నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
గురువారం 20-6-2024 పేజీలు 6
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం




## వైభవంగా శ్రీ వెంకటేశ్వరుని కల్యాణం



**విశాఖపట్నం, జూన్ 19, మేజర్‌న్యూస్:** పోర్టు ఏరియాలోని శ్రీ శృంగమణి పర్వతంపై వెంచేసియున్న శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీవారి కళ్యాణం వేదమంత్రాలు, మంగళవాయిద్యాల మధ్య ఘనంగా జరిగాయి. ఈనెల 17 నుండి మిగతా 2లో

# 'గంటా' తీరుపై హైకమాండ్ గరం గరం!

### -ఎవరి అనుమతి తీసుకుని రుషికొండ వెళ్లారు?
### -సీఎం, పవన్ కల్యాణ్ వెళ్దామనుకున్నారు
### -ఇకపై అనుమతి లేకుండా ఎవరూ అక్కడకు వెళ్లొద్దు



**విశాఖపట్నం, జూన్ 19, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అత్యుత్సాహం ప్రభుత్వానికి చికాకు తెప్పించిందని నేతలు చెబుతున్నారు. ఎవర్నడిగి రుషికొండ తాళాలు తీశారని సీఎంవో గంటాను ప్రశ్నించినట్టు ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోకుండానే మీడియాతో ఎందుకు మాట్లాడారంటూ గంటాను సీనియర్ నేతలు ప్రశ్నించినట్టు కూడా తెలిసింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ స్వయంగా వచ్చి సందర్శిద్దామనుకున్న రుషికొండ భవనాల్ని గంటా సందర్శించేసి వారి ప్లాన్‌ను దెబ్బ తీశారంటూ నేతలు ఆగ్రహంగా ఉన్నారని తెలిసింది.

**నిర్ణయం తీసుకోలేదుగా**

భీమిలి ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు వైఖరిపై సీఎం కార్యా లయం తీవ్ర ఆగ్ర హం వ్యక్తం చేసి నట్టు తెలి సింది. రుషి కొండపై ప్ర భుత్వం ఏదో ఒక నిర్ణయం తీసుకోకముందే పబ్లిసిటీ కోసం మీడియాను వెంటబెట్టుకు వెళ్లి హడావుడి చేయడమేంటంటూ సీఎంవో మండిపడినట్టు తెలుస్తోంది. ఇకపై ప్రభుత్వ, పార్టీ అనుమతి లేకుండా ఇలాంటి పనులు చేయొద్దంటూ సుతిమెత్తగా గంటాను మందలించినట్టు తెలిసింది. రుషికొండపై భవనాల్ని ప్రభుత్వం పరిశీలించి ఏం చేయాలనే నిర్ణయం తీసుకోకముందే గంటా చేసిన హడావుడి ఇంతా అంతా కాదని, ప్రభుత్వ ఆశయాలకు ఈ అంశం విఘాతం కలిగించిందని సీఎం భావించినట్టు తెలిసింది.

**ఇబ్బందులెదురయ్యాయి?**

గంటా అత్యుత్సాహం వల్ల మిగతా 2లో

# ఆ అధికారి వస్తే పరవాడలో ఇక అంతే..!

### గతంలో ఆన్‌లైన్‌లో పేర్లు తొలగించి రూ. లక్షలు ఆర్జించిన అధికారి మరోమారు పరవాడ తహశీల్దార్‌గా రావడానికి విశ్వ యత్నాలు!



**పరవాడ, జూన్ 19, మేజర్‌న్యూస్:** పారిశ్రామికవాడ పరవాడ మండలంలో తాసిల్దార్‌గా పని చేయడానికి డిమాండ్ అంతా ఇంతా కాదు. డిమాండ్ వున్న విషయం అందరికీ తెలిసిందే. ఇక్కడ గతంలో పనిచేసే అధికారి ప్రమోషన్‌పై మరో మండలానికి వెళ్లి.. తిరిగి ఎన్నికలు జరిగిన అనంతరం పరవాడకు వచ్చేందకు విశ్వప్రయత్నాలు చేసుకుంటున్నారట. గతంలో ఈ అధికారిపై పలు ఆరోపణలు వచ్చాయి. రైతుల భూములను భూములు ఆన్లైన్లో తప్పించి తిరిగి మరల ఆన్లైన్లో చేర్చడానికి లక్షల రూపాయలు తిన్నాడని అభియోగాలు అనేకం ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మట్టి అక్రమ తరలింపులో గతంలో పనిచేసిన తాసిల్దార్ ఏ మార్చి వైసిపి నాయకులకు అక్రమ మట్టి తరలింపు అనుమతి పత్రాలు అధికారం లేకపోయినా ఇచ్చి అభాషు పాలైన ఘటన అందరికీ తెలిసిందే. తాసిల్దార్ కార్యాలయం కంటే ఆ అధికారికి పరవాడ ఎస్టిబిఎల్ లేఔట్ లో తాను ఏర్పాటు చేసుకున్న అక్రమ కార్యాలయమే లంచాలో వసూలు చేసుకునేందుకు ఎంతో ఉపయోగంగా ఉండేది .తాసిల్దార్ కార్యాలయం అంతా అధికారి ఉన్న సమయంలో భూ బ్రోకర్లదే ఇష్టారాజ్యంగా మారింది . గతంలో పరవాడలో తాసిల్దార్ కార్యాలయంలో పనిచేసే లక్షలాది రూపాయల సంపాదించిన అధికారి ఏకంగా తాసిల్దార్ గా వస్తే మరింత దండుకోవచ్చు అని ఆలోచనతో రాష్ట్ర భూ పరిపాలన కార్యాలయం నుండే కాకుండా ఉన్నత స్థాయి రాజకీయ నాయకులతో పెద్ద స్థాయిలో పైరవీలు సాగిస్తున్నాడని రెవెన్యూ వర్గాలు అంటున్నాయి. ఇప్పటికే పరవాడ మండలంలో పెదముసిడివాడ ల్యాండ్ పూలింగ్లో ఈ అధికారిపై పలు ఆరోపణలు వచ్చాయి. పెదముసలివాడలో భూమి లేని వారికి కూడా ల్యాండ్ పూలింగ్లో భూమి ఉన్నట్లు చూపించి పేర్లు నమోదు చేశారని ఆరోపణలు అనేకం వ్యక్తం అయ్యాయి. ప్రధానంగా గతంలో పరవాడ మండలంలో గల ఈ బోనంగి రెవెన్యూలో ఒకరి మిగతా 2లో

## సికిల్ సెల్ ఎనిమియా రహిత సమాజమే లక్ష్యం

### -భవిష్యత్తు తరాలకు సోకకుండా జాగ్రత్తలు
### -జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత



**పాడేరు, జూన్ 19, మేజర్‌న్యూస్:** సికిల్ సెల్ ఎనిమియా రహిత సమాజమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత స్పష్టం చేసారు. సికిల్ సెల్ ఎనిమియాను 2047 నాటికి పూర్తిగా నిర్మూలించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశించాయని అన్నారు. ప్రపంచ సికిల్ సెల్ ఎనిమియా దినోత్సవం సందర్భంగా బుధవారం మిగతా 2లో

## జగదీష్, చిరంజీవిలను టిడిపి నుండి బహిష్కరించాలి

### -ఇటీవల ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా పనిచేశారు
### -నియోజకవర్గ తెదేపా బృందం డిమాండ్

**పార్వతీపురం, జూన్ 19, మేజర్‌న్యూస్:** ఎన్నో అవకాశాలను పదవులను కట్టబెట్టి ఏ మూలనో ఉన్న నాయకులను అందలాన్ని ఎక్కించిన ఘనత తెలుగుదేశం పార్టీకి ఉంటే తల్లి పాలు తాగి రొమ్ములు గుద్దే నైజం పార్వతిపురం నియోజకవర్గంలో కొంతమంది నాయకులకు ఉండడం అత్యంత విచారకరమని అటువంటి నాయకులను పార్టీ నుండి సస్పెండ్ చేసి మిగతా 2లో



## వ్యవసాయ శాఖలో లక్షలు బొక్కేసారు

### -లక్షల రూపాయలతో వి.ఎ.ఎ లు పరార్ -రికవరీ ఊసెత్తని ఏఓ, ఎడిఎలు -వి.ఎ.ఎ.లుకు కొమ్ముకాస్తున్న అధికారులు
### -అధికారులు నిర్లక్ష్యంపై అనుమానాలు



**మెరకముడిదాం, జూన్ 19, మేజర్‌న్యూస్:** మెరకముడిదాం మండల వ్యవసాయ శాఖ పూర్తి గా అవినీతిలో కూరుకుపోయింది. ఈ మండలములో వి.ఎ.ఎ లు తరచూ ప్రభుత్వ ఎరువులు, విత్తనాలు అమ్మిన లక్షలు సొమ్మును వాడుకోవడం కొన్ని నెలల తరువాత రాజాకీయ జోక్యంతో కట్టి ఉద్యోగంలో చేరడం సర్వ సాధారణం అయిపోయింది. ఇలాంటి సంఘటనలు మండలం లో ఎన్నో జరిగాయి. ఇప్పుడూ జరుగుతూనే ఉన్నాయి.అధికారులు బదిలీ కాకుండా ఒకే చోట పనిచేస్తూ మండల, డివిజన్ స్థాయిలో పనిచేసే అధికారులు ఏ పార్టీ అధికారము లో ఉంటే ఆ నాయుకులను ప్రసన్నం చేసుకొని ఇక్కడే తిష్ట వేస్తూ ఉండిపోవడం ఇలాంటి అనర్థాలకు కారణముగా చెబుతున్నారు. అందుకే ఆ అధికారులు తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారని బహిరంగంగానే విమర్శలు వస్తున్నాయి. ఇందుకు ఉదాహరణ గర్భాం మేజర్ పంచాయతీ సచివాలయం 1-2 లో పనిచేస్తున్న విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఇద్దరు సుమారు 6 లక్షలు రూపాయిలు ప్రభుత్వధనం ను దుర్వినియోగం చేసినా వారిపై చర్యలు తీసుకోలేదు. ప్రభుత్వ ఎరువులు అమ్మి లక్షలు పట్టుకుపోయినా, వారిపై ఏవిధమైన కేసులు లేవు.కొన్ని నెలలు కావస్తున్నా వారిపై చర్యలు లేవు. దీనికి కారణాలు కూడా లేకపోలేదు. పెద్దలు అభయ మిగతా 2లో

## అంటు వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి

### దోమల సీజన్ జాగ్రత్త -జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జగదీశ్వరరావు




**విశాఖపట్నం, జూన్ 19, మేజర్‌న్యూస్:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు పూర్తి అవగాహ నతో ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి. జగదీశ్వరరా వు అన్నారు. డెంగ్యు, మలేరి యా, మొదలగు సీజనల్ వ్యాధులు నివారిం చాలంటూ నిర్వహించిన సమావేశం బుధవారం డా.పి.జగదీశ్వర వారు అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సీజనల్ వ్యాదులు రానున్న వర్షాకాలంలో రాబోయే అంటువ్యాధులు, ముఖ్యంగా కీటక జనిత (దోమల ద్వారా) సంబవించే మలేరియా, డెంగ్యు, చికున్ గున్యా, బోదకాలు వ్యాధి వంటివి రాకుండా కాపాడుకోవాలన్నారు. జిల్లా మలేరియా అధికారి తులసి రాజ్ మాట్లాడుతూ ముఖ్యంగా దోమల వ్యాప్తి అరికట్టుటకు తీసుకోవాల్సిన చర్యలపై మాట్లాడారు. ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా మిగతా 2లో

## అక్రమార్కులపై వేట మొదలైంది

### -వరహాలగెడ్డ అక్రమణలపై నిగ్గుదీత
### -రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులను నిలదీసిన ఎమ్మెల్యే -3 రోజుల్లో పూర్తి సమాచారం ఇవ్వాలి.. ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, జూన్ 19, మేజర్‌న్యూస్:** గత ఐదేళ్లుగా అధికారాన్ని అడ్డం పెట్టుకొని యదేచ్ఛగా చేసిన అక్రమాలు, అక్రమార్చనలు, అన్యాయాలపై కౌంట్ డౌన్ షురూ అవుతుందా.. అక్రమార్కుల గుండెల్లో కొత్త మిగతా 2లో

# 'మహా' టౌన్‌ప్లానింగ్‌లో సక్రమంగా అక్రమాలు!

### -డబ్బులు పడితే చాలు అనుమతులు రెడీ
### -అందరికీ వాటాలే
### -జోన్ 3లో యథేశ్చగా అక్రమ నిర్మాణాలు



20వ వార్డు పరిధి శివాజీపాలెం, రామరాజు నగర్ పార్కు ఎదుట అక్రమంగా నిర్మించిన అదనపు అంతస్తు

**విశాఖపట్నం, జూన్ 19, మేజర్‌న్యూస్:** ఓ వైపు ఎన్నికల హడావుడి..మరోవైపు ఏపీలో అధికార బదిలీ. మొత్తంగా జీవీఎంసీలోని టౌన్‌ప్లానింగ్‌లో దోచుకున్నోళ్లకు దోచుకున్నంత అన్నట్టు వ్యవహారాలు సాగిపోతున్నాయి. కమిషనర్ కూడా రేపోమాపో వెళ్లిపోతారనే ఊహాగానాలు రావడంతో సిబ్బంది రెచ్చిపోతున్నారు. ఇక్కడ డబ్బులు చేతిలో పడితే ఎలాంటి ఫైల్ అయినా కదిలిపోద్ది. అందరికీ వాటాలే. అందరూ భాగస్వాములే. సిటీలో ఎక్కడ చూసినా నిబంధనలకు విరుద్ధంగా సాగిపోతున్న నిర్మాణాల్ని చూస్తే ఇది తెలుస్తుంది. దొరికితే దొంగ..లేకపోతే దొరే అన్నట్టు వ్యవహరిస్తున్నారు. సచివాలయ ప్లానింగ్ సెక్రెటరీలు, టీపీవోలు, టీపీఎస్‌లు, ఏసీపీ స్థాయి అధికారులూ అక్రమ నిర్మాణాలకు ఊతమిస్తున్నారు.

**ఏవీ..కమిషనర్ మాటలు**

జీవీఎంసీ పరిధిలో ఎక్కడ అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నా తక్షణమే స్పెషల్ స్క్వాడ్ వాలిపోతుందని, భవన నిర్మాణం ఏ దశలో ఉన్నా తక్షణమే నిలిపేసే అధికారాల్ని అన్ని జోన్ల పరిధిలోనూ అమలవుతుందని అప్పట్లో కమిషనర్ చెప్పుకొచ్చారు. కానీ ఆ మాటల్ని ఎవరూ లెక్క చేయడం లేదు. కమిషనర్ రేపోమాపో వెళ్లిపోతారు లే అంటూ దండుకునే బ్యాచ్ రంగంలో దిగిపోతోంది. ప్రభుత్వ భూముల్ని కబ్జా చేసి, నకిలీ పత్రాలు సృష్టించి వాటిలో యథేశ్చగా అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారు. కోట్లలో చెల్లించాల్సిన పన్నుల్ని లక్షల్లోకి, లక్షల్లో చెల్లించాల్సిన పన్నుల్ని వేలల్లోకి తగ్గించి నిర్మాణదారుల నుంచి ప్రభుత్వానికి చెల్లించేలా చేయడంలో అయ్యావార్లు చాకచక్యంగా వ్యవహరించి ఖజానాకు గండి కొట్టిస్తున్నారు. నిర్మాణాలకు ప్లాన్ సరిగా మిగతా 2లో



27వ వార్డు పరిధి కొత్త భాజానా వెనుక(శరత్-సంగం థియేటర్ ఎదుట) సత్యం రెస్టారెంట్ భవనంలో అదనపు నిర్మాణం

# సికిల్ సెల్ ఎనిమియా రహిత సమాజమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన అవగాహనా సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరూ బాగున్నారా ? అంటూ అందరిని పలకరించారు. ఆరోగ్యమే మహా భాగ్యమని బాగున్నారా అని అందరూ పలకరిస్తుంటారని చెప్పారు. ఆరోగ్యాన్ని అందరూ పదిలంగా ఉంచుకోవాలని చెప్పారు. మేనరిక వివాహాల వలన వంశపారపర్యంగా సికిల్ ఎనీమియా సంక్రమిస్తుంద న్నారు. మేనరిక వివాహాలు చేసుకోవద్ద ని హితవు పలికారు. ప్రపంచ వ్యాప్తంగా 70 మిలియన్ల మంది సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్నారని అన్నారు. సికిల్ సెల్ ఎనీమియా అంటువ్యాధి కాదని జన్యుపరమైన వ్యాధన్నారు. శరీరంలో రోగ నిరోధక శక్తి తగ్గి ఆక్సిజన్ స్థాయిలు తగ్గిపోతాయన్నారు. ప్రధానంగా రక్తహీనత లోపిస్తుందన్నారు. మహిళలు సికిల్ సెల్ ఎనీమియా పై అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామ స్థాయి, మండల స్థాయిలో అవగాహనా కర్యక్రమాలు నిర్వహించి గిరిజనులను చైతన్యవంతం చేయాలని చెప్పారు.అరకు పార్లమెం టు సభ్యురాలు డా. గుమ్మా తనూజా రాణి మాట్లాడు తూ సికిల్ సెల్ ఎనిమీ వ్యాధి అవగాహనతోనే నిర్మూలించవచ్చున్నా రు. సికిల్సెల్ ఎనిమియా వ్యాధిలో జిల్లా ద్వితీయ స్థానంలో ఉందన్నారు. 0 - 40 ఏళ్ల లోపు వారందరికి సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ మాట్లాడు తూ ప్రతి గడపకు సికిల్ ఎనీమియా పై అవగాహన కల్పిస్తామన్నారు. ఐటిడి ఏ పరిధిలో 6.76 లక్షల మంది జానాభా కలిగి ఉన్నారన్నారు. 3.50 శాతం మంది 40 ఏళ్ల లోపు వయస్సు వారున్నారన్నారు. ఇప్పటి వరకు 1.76 లక్షల మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేసామని చెప్పారు. 2300 మందికి సికిల్ సెల్ ఎనీమియా పోజిటివ్ గా నిర్ధారించి ప్రతీ నెలా మందులు, రూ.10 వేలు పింఛన్ అందించడం జరుగుతోందన్నా రు. 2026 నాటికి నూరు శాతం పూర్తి స్థాయిలో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేసారు. మేనరిక వివాహాలు చేసుకోవద్దని సూచించారు. 30 వేల మందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడానికి లక్ష్యంగా నిర్దేశించామన్నారు. అరకు అసెంబ్లీ నియోజక వర్గం శాసన సభ్యులు రేగం మత్స్యలింగం మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. సికిల్సెల్ ఎనీమి యాపై అవగాహన కలిగి అధికారులు సూచనలు పాటించాలని చెప్పారు. మేనరిక వివాహాలు అరికట్టాలని,వాటి వలన అనర్దాలు వస్తున్నాయని అన్నారు. అధికారులు చెప్పిన సూచనలు పాటించాలని సూచించారు. సికిల్ ఎనీమియా వ్యాధి గ్రస్తులకు రక్త2/3 ఏర్పడుతుందని రక్తం అందించే దిశగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. జమాల్ బాషా, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డా. విశ్వామిత్ర, డిసిహెచ్ ఎస్ డా. కృష్ణారావు సికిల్ సెల్ ఎనీమియా పై అవగాహన కల్పించారు. వ్యాది లక్షణాల గురించి తెలియజేసారు. అంతకు ముందు అంబేద్కర్ కూడలి నుండి తలారిసింగి ఇండోర్ స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించారు. ఆతరువాత ఇంటింటికి వెళ్లి సికిల్ సెల్ ఎనీమియా పరీక్షల నిర్వహణ ర్యాలీకి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారం భించారు. తలారిసింగ్ గిరిజన సంక్షేమ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షలో 100 మందికి ఐటిడిఏ సమావేశ మందిరంలో 30 మందికి సకిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సమావేశంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండల రావు, ఐ.సి.డి. ఎస్.పి.డి. సూర్యలక్ష్మి, డి. ఆర్. డి. ఎ, పి.డి, మురళి, ఎంపిడి ఓ సాయి నవీన్, తాహశీల్దార్ కళ్యాణ చక్రవర్తి, గిరిజన సంక్షేమ శాఖ డి. ఇ అనుదీప్, 2. 2. దుర్గా ప్రసాద్, సిడిపిఓ ఝాన్సీ, ఎటిడబ్ల్యూఓ ఎల్. రజని, హెచ్. ఎం. రీమలి జాన్, జెడ్పిటిసి గిడ్డి విజయ లక్ష్మి, వైద్య సిబ్బంది, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'మహా' టౌన్‌ప్లానింగ్‌లో సక్రమంగా అక్రమాలు!

(మొదటి పేజీ తరువాయి)

లేకపోయినా, వేకెంట్ ల్యాండ్ ట్యాక్సు (వీఎల్‌టీ) చెల్లించకపోయినా, సెట్ బ్యాక్స్ విడిచిపెట్టకపోయినా, నిర్మాణాలకు సరిపడా రోడ్లు లేకపోయినా అమ్యామ్యా చెల్లిస్తే చాలు క్షణాల్లో అనుమతులు రడీ అయిపోతాయి.

**టీపీఎస్‌లో ఓ అధికారి**

జీవీఎంసీ టౌన్ ప్లానింగ్‌లో టీపీఎస్‌గా వ్యవహరిస్తున్న మహిళా అధికారి ఇక్కడ చక్రం తిప్పేస్తున్నారు. ఆమెకు సచివాలయ వ్యవస్థలోని కొందరు ప్లానింగ్ సెక్రటరీలు తొలుత అక్రమ నిర్మాణాల్ని ప్రోత్సహిస్తూ భారీగా డబ్బు సంపాదిస్తునట్టు ప్రచారం జరుగుతోంది. ఆ తర్వాత కొందరు టీపీవో స్థాయి అధికారులు అక్రమ నిర్మాణాలకు సహకరిస్తూ జీవీఎంసీ పేరును చెడగొడుతున్నారు. కిందిస్థాయి సిబ్బందికి హెడ్‌గా చెప్పుకొనే కొందరు టౌన్ ప్లానింగ్ అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ అక్రమాల్ని సక్రమం చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. అందుకే సిటీ పరిధిలో ఎక్కడ చూసినా పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు వెలిశాయి. సచివాలయ ప్లానింగ్ సెక్రెటరీలే చక్రం తిప్పే అవినీతి దొరలంటూ ప్రజలు వ్యంగంగా కీర్తిస్తున్నారు.

**ఇవిగో ఇవి చూడండి (బాక్సు వేయాలి)**

జీవీఎంసీలో జోన్-3 పరిధిలోని 27వ వార్డు, కొత్త ఖజానా వెనుక సంగం-శరత్ థియేటర్ ఎదురుగా ఉన్న ప్రాంతంలో సత్యం రెస్టారెంట్ భవనంలోనే అదనపు అంతస్తు నిర్మాణం జరిగిపోతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. జీవీఎంసీ టీపీవో సహా సిబ్బంది మొత్తం కళ్లప్పగించి చూస్తున్నారు. అదే విధంగా జీవీఎంసీ రామరాజు నగర్ పార్కు పరిధిలోనూ అదే పరిస్థితి. అనుమతులిచ్చే వారిలో 90 శాతం మంది అవినీతి వైపే మొగ్గుచూపుతారనే ఆరోపణలున్నాయి. ఎక్కడ నిర్మాణం జరిగినా ప్రతి భవనానికీ 'లకారాల్లో' ముడుతుందనేది బహిరంగ రహస్యమేనంటున్నారు.

# వ్యవసాయ శాఖలో లక్షలు బొక్కేసారు

(మొదటి పేజీ తరువాయి)

హస్తం అందిస్తూ, ఎ.ఓ, ఎ.డి.ఎ లను రాజకీయంగా కట్టడి చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. వి.ఎ.ఎ లు ప్రభుత్వం నుండి రైతులకు ఇచ్చిన ఎరువులు అమ్ముకొని ప్రభుత్వానికి చెల్లించ కుండా ఆ డబ్బులు పట్టుకొని ఉద్యోగం వదిలి వెళ్ళిపోయినా మెరకముడిదాం లో పనిచేస్తున్న మండల అగ్రికల్చర్ అధికారి, చీపురుపల్లి వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ కోటేశ్వర రావు లు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. మొదట్లో తప్పు జరిగితే ఒంటికాలిపై లేచిన ఈ ఇద్దరు అధికారులు ఇప్పుడు బాధ్యులపై చర్యలు తీసుకోకుండా 6 లక్షలు గోల్ మాల్ జరిగినా చర్యలు తీసుకోడానికి మీన మేషాలు లెక్కిస్తున్నారంటే ఇందులో ఏదో చిదంబర రహస్యం దాగి ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.. తప్పు చేసిన వి.ఎ.ఎ లును గాలికి వదిలేసి తమకు ఏమి పట్టనట్లు దొంగ చేతికి తాళాలు ఇచ్చినట్లు వ్యవహరిస్తుండడంతో ఎ.ఓ, ఎ.డి.ఎ లపై పలు అనుమానాలు బలంగానే వ్యక్తం అవుతున్నాయి. దీర్ఘ కాలం గా ఒకే చోట పనిచేస్తే ఇలానే జరుగుతుందని పలువురు నుండి గుస గుసలూ వినిపిస్తున్నాయి. ఎ.ఓ, ఎ.డి.ఎ లపై చర్యలు తీసుకోవాల్సిన జాయింట్ డైరెక్టర్ అగ్రికల్చర్ విజయనగరం వారు కూడా ఉదాసీనంగా వ్యవహరి స్తుండడంతో రైతులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగులను వెనకేసుకు వచ్చే రాజాకీయ నాయకులు ఉన్నాన్నాళ్ళు, అధికారులు చేతిలో రైతులు మోసపోక తప్పదు. దీనిపై జిల్లా అధికారులు ఏదంగా స్పందిస్తారో వేచి చూద్దాం.

**మండల వ్యవస్థాధికారి వివరణ:**

ప్రభుత్వ ఎరువులు, విత్తనాలు అమ్మిన సొమ్మును కొందరు వి.ఎ.ఎ లు వాడుకొని, ఉద్యోగం వదిలి వెళ్లిపోవడం నిజమే నని అన్నారు. అందులో ప్రస్తుతం గర్భాం సచివాలయం 1-2 లో ఇద్దరు పై చట్ట పరమైన చర్యలు కు ఉపక్రమి స్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతము వారిని విధులు నుండి తప్పించామని అన్నారు.

# అక్రమార్కులపై వేట మొదలైంది

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే నిద్రపోనున్నారా.. వారు చేసిన అక్రమ వ్యాపారాలు భూ కబ్జాలు అధికారం మూసుకులో చేసిన దందాలు బట్టబయలు చేయనున్నారా అంటే అవుననే సమాధానం సర్వత్ర వినిపిస్తుంది. ఎన్నికలవేళ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం గెలుపొందిన తర్వాత అక్రమార్కులపై వేట మొదలెట్టారు. ఒక్కొక్కటిగా గత వైసిపి పాలనలో ఎమ్మెల్యే అండదండలతో ఇష్టారాజ్యంగా ప్రభుత్వ స్థలాలు డి పట్టా భూములు ప్రైవేటు స్థలాలు ఆక్రమించుకొని దర్జా వెలగబెడుతున్న బడా బాబుల చిట్టా తిరగరాయడానికి ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర శ్రీకారం చుట్టారని అంతా అనుకోవడం గమనార్హం. వాటికి బలం చేకూరుస్తూ బుధవారం ఉదయం రెవెన్యూ మున్సిపల్ ఇరిగేషన్ అధికారులు టిడిపి పార్టీ నేతలతో కలిసి ఎన్నాళ్ళనుండో అక్రమాలకు గురి అయ్యి గర్భశోకాన్ని నింపుకున్న వరహాల గడ్డ స్థితిగతులను స్వయంగా పరిశీలించారు. ముందుగా బైపాస్ రోడ్డుకు ఆనుకొని ఉన్న వరహాల గడ్డ కాలువ వాస్తవ వెడల్పు దాన్ని గట్టు మెజర్మెంట్లు ఇరిగేషన్ డి ఈ ని రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు రికార్డుల ప్రకారం 56 అడుగుల మేరకు కాలువ ఉండాల్సి ఉండగా గట్టుగా మరో 10 అడుగులు వెరసి దాదాపుగా 65 అడుగుల విస్తీర్ణంలో వరహాల గడ్డ ఉండాల్సి ఉంటుందని సూచాప్రాయంగా అధికారులు చెప్పడంతో సంతృప్తి చెందని ఎమ్మెల్యే పక్క రికార్డులు లెక్కలతో ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన విస్తీర్ణం ఎంత ఉండాలి ఎంత అన్యాక్రాంతానికి గురైంది అది ఏ ఏ పెద్ద దగ్గర ఉన్నది ఎవరు ఆధీనంలో ప్రస్తుతం ఉన్నది అలాగే పరిశీలన సమయంలో తన దృష్టికి వచ్చిన జిరాయితి రైతులు కూడా తమకు వంశపారంపర్యంగా మా భూములు కూడా కొంత విస్తీర్ణంలో అప్పటి రాజకీయ నాయకుల ప్రోత్భలంతో పట్టణంలో ప్రముఖ వైద్య నిపుణులుగా చలామణి అవుతున్న డాక్టర్ ద్వారపురెడ్డి రామ్మోహన్ రావు ఆక్రమించుకున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం కనిపించింది. దాంతో ఎమ్మెల్యే మరిన్ని వివరాలు సేకరించి పూర్తిస్థాయిలో వాస్తవ నివేదిక వరహాలగడ్డ ఆది నుండి అంతవరకు జరిగిన జరుగుతున్న అక్రమాలు పూర్తిస్థాయిలో తను దృష్టికి ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అధికారులు నివేదిక సమర్పించడానికి వారం రోజులు కోరగా అంత అవసరం లేదని మూడు రోజుల్లో పూర్తిస్థాయి నివేదిక తయారుచేసి పంపాలని గత ప్రభుత్వం మాదిరి పనుల వేగవంతం పై నిర్లక్ష్యం ఉండదని అధికారులు అంతా అప్రమత్తంగా ఉండి సహకరించి పార్వతిపురం నియోజకవర్గ అభివృద్ధికి ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణ నియంత్రణకు దోహదపడాలని ఉదాసేనత ప్రదర్శిస్తే క్షమించలేమని ఎన్నో ఆశలతో ప్రజలు అధికారం కట్టబెట్టారని వాటిని తీర్చాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు. బుధవారం పరిశీలనలో ఇరిగేషన్ ది ఈలు మున్సిపల్ పి పి ఓ రెవిన్యూ శాఖ నుండి తాసిల్దార్ ఆ రైలు సర్వేర్లు పాల్గొనగా తెలుగుదేశం పార్టీ నుండి నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి జై బాబు, గొట్టాపు వెంకట్ నాయుడు బార్నాల సీతారాం మజ్జి వెంకటేష్, కోరాడ నారాయణరావు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు. అయితే పరిశీలన దగ్గర ఉన్న నాయకులతో పాటు అధికారులంతా గత ప్రభుత్వ ఏలికలో అధికారులను మభ్యపెట్టి బడాబాబులు అనేక దందాలు చేశారని పెద్దలు ముసుగులో ప్రభుత్వ స్థలాలను పెద్ద ఎత్తున కబ్జా చేశారని నిర్బంధంగా ఆరోపించడం గమనార్హం.

**ఇది మొదటి అడుగు మాత్రమే... బొనెల విజయ్ చంద్ర..**

పరిశీలన అనంతరం అధికారుల సమక్షంలో నాయకులతో కలిసి పార్వతిపురం నియోజకవర్గ ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఎన్నో ఆక్రమణలు కబ్జాలు గత వైసిపి పాలనలో చోటుచేసుకున్నాయని విలువైన ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అయ్యాయని అధికారం ముసుగులో నాయకులు వారి అండదండలతో కార్యకర్తలు కోట్లు సంపాదించుకున్నారని అక్రమ వ్యాపారాలు చేసి ధనార్జనకు తెగబడ్డారని ఇకమీదట అలాంటివి సాగవని గతంలో జరిగిన అన్ని తవ్వి ప్రభుత్వానికి చేరవేస్తామని అందులో రాజీ పడనని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పారదర్శక పాలన చేసి చూపిస్తామని అందులో అధికారులతో నాయకుల సహాయ సహకారాలు తీసుకుంటానని ఇది మొదటి అడుగు మాత్రమేనని తన దృష్టిలో ఎన్నో విలువైన అక్రమ వివరాలు ఉన్నాయని వాటన్నిటి పైన కొరడా దులిపించడం జరుగుతుందని వేషరతుగా అక్రమ ఆర్జన చేసిన వ్యక్తులు వచ్చి తమ తప్పును ఒప్పుకొని ప్రభుత్వానికి ఇచ్చేస్తే వారితో ఇప్పించే బాధ్యత తీసుకుంటానని లేని పక్షంలో స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు మీనా వేషాలు లెక్కించకుండా వాస్తవ పరిస్థితులను వెలికి తీసి చిత్తశుద్ధితో ముందుకు వెళ్లాలని విన్నవించారు.

# అంటు వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉంచుకోవాలని, ఇంటి దగ్గరలో గల మురికి కాల్వలో చెత్త, చెదారం వేయకుండా, మురుగునీరు ప్రవహించే విదంగా చూడాలన్నారు. కుళాయి లీకేజీ అరికట్టాలని, లేనిచో నీరు నిలిచి దోమల ఉత్పత్తి పెరిగే అవకాసం ఉందన్నారు. ఎయిర్ కూలర్ లో నీటిని వారానికి ఒకసారి మార్చాలని, మురుగు నీరు నిల్వలు వారానికి ఒకసారి కిరోసిన్ లేదా ఆయిల్ చల్లాలని, దీనివలన దోమల బెడద ఉండదని, ఇంటి పరిసరాలలో పనికిరాని, పడవేసిన టైర్లు, కొబ్బరిచిప్పలు మొదలగు వాటిలో వర్షపు నీరు చేరి దోమల ఉత్పత్తి జరుగుతుందన్నారు. గాంబోజియా అను చిన్న చేపలు దోమలు, కుంటలలోను వదిలినట్లయితే దోమలు పుట్టవన్నారు. లార్వాను చేపలు తింటాయి కాబట్టి దోమలు వృద్ధి చెందవు. ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ లేకుండా ఫ్రైడే డ్రై డే పాటించాలి. మరియు భవన నిర్మాణ ప్రదేశాలలో నీరు స్టోర్ చేయడంలో జాగ్రత్త వహించాలి, పూల కుండీలలో, ఇంటి పై కప్పులలో నీరు నిల్వ లేకుండా చూడాలి. సెప్టిక్ ట్యాంక్ గ్యాస్ పైపులు జాలీలు అమర్చండి. జిల్లా మీడియా అధికారి బి.నాగేశ్వర రావు మాట్లాడుతూ ఇంటి పరిసర ప్రాంతాలలో పనికిరాని, వాడని వస్తువులు గోడౌన్, స్టోర్ రూములో ఉంచుకోవాలి. దోమలు నిర్మూలించటంలో ప్రజలందరూ అవగాహన ఏర్పర్చుకోవలెను. దోమల బెడద నుండి రక్షణ పొందుటకు దోమతెరలు వాడవలెను. ఇంటి పరిసర ప్రాంతంలో ఫాగింగ్ చేయించుకోవలెను.జిల్లా వ్యాధి నిరోధక అధికారి డా.ఎస్.జీవన రాణి మాట్లాడుతూ దోమల నియంత్రణ మనందరి భాధ్యత కనుక పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి మరియు అడల్ట్ బి.సి.జి.వాక్సిన్ అవగాహన కలిగి ఉండాలని టార్గెట్ గ్రూప్ వారు వేయించు కోవాలని వాక్సినేషన్ గురించి కూడా అవగాహన కలుగచేశారు. డా.సమత మాట్లాడుతూ ఈ సీజనల్ వ్యాదులు నిర్మూలించటం లో వైద్య ఆరోగ్య సిబ్బందే కాకుండా ఎవరి ఇంట్లో వారు శ్రద్ధ వహించి దోమలు పెరగకుండా చూసుకొన వలెను, ఈ అంటువ్యాదులే కాకుండా అంటువ్యాదులు కానీ బి.పి. షుగర్, కేన్సర్ వ్యాది రాకుండా అవగాహన కలగచేసుకోవాలని తెలియచేసారు. జిల్లా మలేరియా అధికారి తులసి రాజ్ వారు మాట్లాడుతూ మలేరియా, డెంగ్యు, చికున్ గున్యా, బోదవ్యాది మొదలగు కీటక జనిత వ్యాదులు నియంత్రణ కార్యక్రమం నిమిత్తం రాబోవు వర్షాకాలం కనుక దోమలు వృద్ధి చెందకుండా ముఖ్యంగా హాస్టల్స్ నందు ఇళ్ళ పరిసర ప్రాంతాలలో అర్బన్ మురికి ప్రాంతాలలో ఫాగింగ్ చేయడం జరుగుతుందని, గడిచిన సంవత్సరం కన్నా ప్రస్తుతం ఇప్పటి వరకు డెంగ్యు మరియు మలేరియా కేసులు తక్కువగా ఉన్న జాగ్రత్త వహించాలని వైద్య ఆరోగ్య సిబ్బంది ద్వారా నే కాకుండా ప్రజలందరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంలో అవగాహన కలిగి ఉండాలని తెలియచేసారు.

# రెండవ దశ వ్యవసాయ గణనపై శిక్షణా కార్యక్రమం

## అర్థ గణాంక శాఖ ఉపసంచాలకులు కె.సౌజన్య



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 19, మేజర్‌న్యూస్:** 2వ దశ వ్యవసాయ గణనను 2021-22 సంవత్సరమును ప్రామాణికంగా తీసుకొని కమతాల వారీగా, పంటల వారీగా సాగు వివరాలు నమోదు చేయాలని అర్థ గణాంక శాఖ ఉపసంచాలకులు కె.సౌజన్య తెలిపారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో రెండవ దశ వ్యవసాయ గణన జిల్లాస్థాయి శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ గణనలో మండల స్థాయిలో సహాయ గణాంకాధికారులు, గ్రామ స్థాయిలో గ్రామ రెవెన్యూ అధికారి ప్రాథమిక కార్యకర్తగా, మండల సహాయ గణాంకాధికారులు మరియు మండలరెవెన్యు ఇనస్పెక్టర్లు పర్యవేక్షకులుగా వుంటారని తెలిపారు. ముందుగా వ్యవసాయ గణనను నిర్వహించే విధానమును పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ముఖ్య ప్రణాళికాధికారి జి.రామారావు మాట్లాడుతూ వ్యవసాయ గణనకు సంబంధించి ఇన్ పుట్ సర్వే నందు రైతుల యొక్క విద్యార్హతలు,రైతులు వినియోగించిన పని ముట్లు, విత్తనములు, ఎరువులు, పురుగు మందులు, రైతు భీమా, రైతు వ్యవసాయ రుణ వివరాలు మొదలగు అంశాలను ప్రతీ మండలంలో ఎంపిక చేయబడిన గ్రామంలో ఖచ్చితత్వంతో కూడిన వివరాలను భారత ప్రభుత్వంచే పొందుపరచబడిన మొబైల్ యాప్ ద్వారా సేకరించవలసినదిగా తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో గణాంకాధికారి ఎన్.శ్రీరామమూర్తి, ఉప గణాంకాధికారులు, జిల్లాలోని సహాయ గణాంకాధికారులు పాల్గొన్నారు.

# జగదీష్, చిరంజీవిలను టిడిపి నుండి బహిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

శాశ్వతంగా నియోజకవర్గ కేడర్ కు భరోసా కల్పించాల్సిన అవసరం అధిష్టానానికి ఉందని నియోజకవర్గ తెలుగుదేశ నాయకగణం ముక్త కంఠంతో డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ పరిధిలోని మండల పార్టీ నాయకులు మున్సిపల్ నాకు చెందిన పార్టీ పెద్దలు సైయుక్తంగా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ద్వితీయ శ్రేణి నాయకత్వం మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి తదితర అనుచర వర్గం ఇటీవల జరిగిన ఎన్నికల్లో పార్వతిపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఓటమిని గురిచేయాలని పడని పాట్లు చేయని కుతంత్రాలు లేవని సర్వశక్తులు వడ్డీ టిడిపి అభ్యర్థి ఓటమికి పనిచేశారని అందుకు తగిన ఆధారాలు రికార్డులు తమ వద్ద ఉన్నాయని అవసరమైన చోట అవసరమైన వేల వాటిని అందజేసి ఆయా నేతల చీకటి కోణం బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. నియోజకవర్గంలో బిజెపి ఎంపీ అభ్యర్థికి అనుకూలంగా ఎమ్మెల్యే అభ్యర్థి బోనాల విజయ్ చంద్రకు ప్రతికూలంగా పనిచేసే అందుకు తగిన ఏర్పాట్లు స్వతహాగా వారు చేయడం విచారకరమని పార్టీ అధిష్టానం ఎన్నో అవకాశాలు కల్పించి ద్వారపురెడ్డి కుటుంబానికి అందలం ఎక్కించిందని అందులో భాగంగానే ఎమ్మెల్సీ జిల్లా పార్టీ అధ్యక్షులు మున్సిపల్ చైర్ పర్సన్ పదవులు దక్కాయి తద్వారా క్యాదర్ను నిర్లక్ష్యం చేసి ఏకపక్ష ధోరణితో తమ ఆస్తులను పెంచుకున్నారు తప్ప పార్టీని నియోజకవర్గంలో బతికించలేదని ఆరోపించారు. సామాన్య వ్యక్తిగా ఉన్న బొబ్బిలి చిరంజీవిలకు మూడు దఫాలుగా ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి గౌరవిస్తే ఈ ఎన్నికల్లో అభ్యర్థి ఓటమికి ద్వారపురెడ్డి కుటుంబంతో కలిసి కుట్రలు పన్నారని అయితే పార్టీ పట్ల ప్రజలకు ఉన్న అభిమానము నమ్మకం పైనున్న దేవుడు ఆశీస్సులతో ఘట్టెక్కగలిగామని వీలు కుట్రలు ఏవి ఫలించలేదని ఫలితాలు వచ్చిన తర్వాత అంతా తామే చేశామన్నట్టుగా సీఎం దగ్గర పార్టీ అధిష్టానం దగ్గర గొప్పలు చెప్పుకుంటూ ఆది నాయకత్వాన్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఏ ముఖంతో వెళ్లి అభినందనలు తెలుపుతారని ఇదే విషయాన్ని ఐ కమాండ్ దృష్టిలో ఉంచుతామని ఎట్టి పరిస్థితుల్లో వారిని వారి అనుచరులను పార్టీ నుండి సస్పెండ్ చేసే అంతవరకు విస్తరించబోమని అలా కాదని ఐ కమాండ్ అలసత్వం వహిస్తే తమవంతు ప్రయత్నంగా ఎంత దూరానికైనా వెళ్లి అధిష్టానాన్ని ఒప్పిస్తామని అన్నారు. ఇదంతా గత ఐదేళ్లలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తమ నాయకులను క్యాదర్ను పెట్టని చిత్రహింసలు లేవని అవమానాలు లేవని వాటన్నిటికీ దిగమింగుకొని పార్టీ గెలుపు కోసం పని చేస్తే పార్టీని నట్టేట ముంచాలని చూసినా వెన్నుపోటుదారులకు ఐకమండ్ ఎలా అవకాశం ఇస్తాదని అన్నారు. ఇప్పటికైనా అబద్ధపు ఆలోచనలు నీతిమాలిన చర్యలు మానుకొని నైతిక బాధ్యత వహిస్తూ గతంలో చేసిన పనికి తలదించుకొని స్వచ్ఛందంగా పార్టీ నుండి బయటకు పోవాలని లేని పక్షంలో పార్టీయే వారిని బహిష్కరిస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో తెదేపా పార్టీ సీనియర్ నాయకులు గొట్టాపు వెంకట్ నాయుడు, బార్నాల సీతారాం, బలిజిపేట సీతానగరం పార్వతీపురం మండల పార్టీల అధ్యక్షులు పెంకి వేణుగోపాల్ నాయుడు సత్యం నాయుడు బోను చంద్రమౌళి, కార్యదర్శి రెడ్డి వేణుగోపాల్ నాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, నాయకులు మజ్జి వెంకటేష్ కందుకూరి ప్రభాకర్ జొన్నాడ శ్రీదేవి రాగోలు గంగరాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యా కిట్లు అందజేసిన ఎమ్మెల్యే వెలగపూడి



**ఆరిలోవ, జూన్ 19, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రెస్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా పదోవ తోటకూరలు ప్రైమరీ స్కూల్లో బుధవారం వార్డ్ కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా కిట్లు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరయ్యారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు స్కూలు బ్యాగులు స్కూల్ యూనిఫారంసు నాణ్యతమైన విద్యా అందించడమే ప్రభుత్వ లక్ష్యం అనే మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా పుస్తకాలు స్కూల్ బ్యాగులు అందజేశారు ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ మధ్యల రాజశేఖర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గాడి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# శంకరన్న కోసం.. అనాధలకు ఆపన్న హస్తం



**శ్రీకాకుళం, జూన్ 19, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ జన్మదినాన్ని పురస్కరించుకుని టీడీపీ నాయకుడు దాస్యం నాని ఆధ్వర్యం లో స్థానిక బెహరా మనోవికాస కేంద్రంలో బాధిరులకు బుధవారం భోజన ఏర్పా ట్లను చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే గొండు శంక ర్ సతీమణి, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి అభిమానులు, బాధిరులకు తినిపించారు. అనంతరం దాస్యం నాని, అభిమానులతో కలసి వారికి భోజనాలను స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అభిమాన నేత జన్మదినం సందర్భంగా అందరూ ఆనందంగా ఉండాలని, బెహరా మనో వికాస కేంద్రంలో ఇటువంటి కార్యక్రమం ఏర్పాటు చేసిన నానిని అభినందించారు. శంకర్ అభిమానులు ఎం దరికో స్ఫూర్తి ప్రధాతలుగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అంబటి లక్ష్మిరాజ్యం, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వెంకటేశ్వరుని కల్యాణం

(మొదటి పేజీ తరువాయి)

23వ తేదీ వరకు ఈ వేడుకలు శ్రీ స్వామి వారి కళ్యానోత్సవ వేడుకలు నేత్రపర్వంగా జరుగుతాయి.బుధవారం సుప్రభాత సేవ, హోరీమాలు, 20న పండిత గోష్టి, మహాదాశీర్వచనం ఉంటుంది. 21వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు శ్రీ స్వామి వారి తెప్పోత్సవం, 22వ తేదీన పూర్ణాహుతి, సముద్రస్నానం, జరుగుతుంది. 23న శ్రీ పుష్పయాగం, రుత్వికసన్మానంతో ఉత్సవాలు ముగుస్తాయి., 29వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ఆలయ ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమం జరుగుతుందని ఆలయ ఈఓ శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఆ అధికారి వస్తే పరవాడలో ఇక అంతే..!

(మొదటి పేజీ తరువాయి)

భూమి ఆన్లైన్ తొలగించి తిరిగి చేర్చడానికి లక్షల రూపాయలు తీసుకున్నా రనే విషయాన్ని బాధితులు విలేకరుల ముందు వాపోతున్నారు. ఇలాంటి అధికారి ని ఎట్టి పరిస్థితుల్లోనూ పరవాడ మండల తాసిల్దార్ గా నియమించ వద్దు అంటూ పలువురు ప్రజా ప్రతినిధులకు సిఫార్సు చేస్తున్నా రు. అయినప్పటికీ ప్రజాప్రతినిధు లను కాదని ఎలాగైనా పరవాడ మండల తాసిల్దార్ గా పోస్టింగ్ తెచ్చుకోవాలని తీవ్రంగా అధికారి తాపత్రయపడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాంటి అవినీతి అధికారి విషయంలో రెవెన్యూ ఉన్నతాధికారులు ఏ రకంగా వ్యవహరిస్తారో వేచి చూడాల్సిందే.

# 'గంటా' తీరుపై హైకమాండ్ గరం గరం!

(మొదటి పేజీ తరువాయి)

రుషికొండలో తాము చేయదలుచుకున్న కార్యాచరణ బెడిసికొట్టిందని నేతలే చెబుతున్నారు. పార్టీ అధి ష్టానం కూడా అదే తేల్చిందంటున్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి పేషీ అధికారులు కూడా వెంటనే రంగంలోకి దిగి ఇకపై రుషికొండ ప్యాలెస్‌లోకి ఎవరూ వెళ్లకుండా కట్టడి చేయాలని ఆదేశించినట్టు తెలిసింది. ఇదే విషయాన్ని ఎమ్మెల్యేలు, మంత్రులకు కూడా స్పష్టం చేసినట్టు ప్రచారం జరుగుతోంది.

# ఎస్పీని కలిసిన అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ ఎం వినీసా



**శ్రీకాకుళం, జూన్ 19, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూర్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ గా నియమితులైన ఎం.వి నిషా బుదవారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో శ్రీకాకుళం జిల్లా ఎస్పీ శ్రీమతి జి.ఆర్. రాధికను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాని అందజేసారు.

# మంత్రి సంధ్యారాణికి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి వీరేష్ చంద్రదేవ్



**పార్వతీపురం, జూన్ 19, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గిరిజన మరియు మహిళ శిశు సంక్షేమ మంత్రివర్యులు సంధ్యారాణి ను తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి వీరేష్ చంద్ర దేవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఆయన కొమరాడ మండల నాయకులతో కలిసి సాలూరు మంత్రి సంధ్యారాణి నివాసానికి వెళ్లి ఆమెకు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. ముఖ్యమంత్రి చంద్రబాబు ,పవన్ కళ్యాణ్ తొలి రాష్ట్రం సంక్షేమ పాలన అభివృద్ధి జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఒక్కరకు అందజేయడమే కూటమి లక్ష్యమని అన్నారు. మన్యం జిల్లాలో తనకు మంత్రి పదవి రావడం ఎంతో ఆనందంగా ఉందని జిల్లాలో గిరిజన సమస్యలను తోపాటు అభివృద్ధి ప్రతి ఒక్కటి నెరవేర్చుతానని అంటూ రాష్ట్రంలో మహిళల సంక్షేమము పెద్దపేట వేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనంతరం ఆమెకు మరొకసారి టిడిపి రాష్ట్ర కార్యదర్శి శుభాకాంక్షలు తెలియజేస్తూ. చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో రాష్ట్రంలో మహిళా శిశు సంక్షేమ మంచి పాలనందించాలని గిరిజనుల సమస్యలను నెరవేర్చి ప్రజలు మన్ననలు పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వీరేష్ చంద్ర దేవ్ తో పాటు టిడిపి కొమరాడ మండల నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపిన వాకర్స్ క్లబ్ కమిటీ



**ఆరిలోవ, జూన్ 19, మేజర్‌న్యూస్:** విశాఖ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు ని ముడసర్లోవ వాకర్స్ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి సాలువా కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు. రామకృష్ణబాబు మీకు అందుబాటులో ఉంటాను ఏ ఒక్క అవసరం వచ్చిన నా దగ్గరకు రండి అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ రావు ప్రధాన కార్యదర్శి నాగులపల్లి రవికుమార్, గౌరవ అధ్యక్షులు సాయికుమార్ , ఉప అధ్యక్షులు యం. వి. రమణ, కోశాధికారి సి.హెచ్. సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్, మామిడి రాజు, యన్. శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి,కేబుల్ రమణ , పందిరి రామ్ ప్రసాద్, పిట్ట లక్ష్మణ రావు, దిల్లేశ్వరరావు,వెంకటరమణ, హరి,కృష్ణారావు, రాము, నాగేశ్వరావు, శ్రీనివాస్, కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని అభినందనలు తెలిపారు.

## విలేఖరి వట్టి తాతాజీ కుటుంబాన్ని పరామర్శించిన పోలాకి జెడ్పీటీసీ కృష్ణ చైతన్య



నరసన్నపేట, జూన్ 19, మేజర్‌న్యూస్: నరసన్నపేట స్టేట్ బ్యాంక్ వీధి మహాటివి విలేఖరి వట్టి తాతాజీ మాతృ మూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని యువ నాయకులు పోలాకి జడ్పిటిసి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య బుధవారం ఉదయం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతోపాటు నరసన్న పేట ఎంపీపీ ఆరంగి మురలీధర్, జడ్పిటిసి చింతు రామారావు మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు పోన్నాన దాలినాయుడు , సుడా చైర్మన్ ప్రతినిధి కోరాడ చంద్ర భూషణ గుప్త, నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు బుద్దల రాజశేఖర్ , ఎంపీటీసీ నేతింటి రాజేశ్వర రావు, వార్డ్ మెంబర్ బంకుపల్లి లోకనాథ్ శర్మ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌ను సందర్శించిన ఎమ్మెల్యే బేబినాయన

### క్యాంటీన్ కు కావాల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచనలు



బొబ్బిలి, జూన్ 19, మేజర్‌న్యూస్: అన్నా క్యాంటీన్లను పునః ప్రారంభించాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల జారీ చేయడంతో బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కెకె రంగారావు (బేబి నాయన) అన్నారు. ఈ మేరకు బుధవారం అన్నా క్యాంటీన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ త్వరలో అన్నా క్యాంటీన్ ను ప్రారంభిస్తామని వెల్లడించారు.దానికి కావలసిన ఏర్పాట్లను పూర్తి చెయ్యాలని పరిపాలన కమిషనర్ ఎల్ రామలక్ష్మి కి ఆదేశించారు. ఈ సందర్శనలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు రాంబార్కి శరత్ బాబు, నాయకులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం ఎంపి శ్రీ భరత్‌ని కలిసిన ఐఐఐటి డైరెక్టర్ బాలాజీ



శ్రీకాకుళం, జూన్ 19, మేజర్‌న్యూస్: విశాఖపట్నం ఎంపి శ్రీ భరత్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన ఐఐఐటి డైరెక్టర్ కొక్కిరాల వెంకట ధన బాలాజీ ఈ సందర్భంగా ఐఐఐటి నిర్వహణ తదితర అంశాలపై ఎంపి కి వివరించారు రాజీవ్ గాంధీ యూనివర్సిటీ కి తన వంతు సహాయ సహకారాలు అంది స్తామని చెప్పారు. విశాఖపట్నం ఎంపి మరియూ గీతం విశ్వవిద్యాలయం ట్రస్ట్ బోర్డ్ ప్రెసిడెంట్ ని డైరెక్టర్ బాలాజీ ఆర్జియుకేటి అధికారులు అభినందనలు తెలిపారు.

## సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిని నిర్మూలించాలి

### ఎమ్మెల్యే విజయ్ చంద్ర



పార్వతీపురం, జూన్ 19, మేజర్‌న్యూస్: సికిల్ సెల్ ఎనీమియా వ్యాదిని నిర్మూలించుటకు ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకోవాలని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. జాతీయ సికిల్ సెల్ ఎనీమియా డే సంధర్భంగా బుధవారం ఐటిడిఎ కార్యాలయంలో ఏర్పాటుచేసిన అవగాహన, ప్రత్యేక నిర్ధారణ కేంద్రం ఐ టి డి ఎ పిఓ సి. విష్ణుచరణ్ తో కలసి ఎమ్మెల్యే విజయ్ చంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047 నాటికి సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలనే సంకల్పంతో ప్రత్యేక మిషను రూపొందించడం జరిగిందని తెలిపారు. ప్రభావిత గిరిజన ప్రాంతాలలో 40 సంవత్సరాలలోపు గల వారిలో ఈ వ్యాధి గల వారిని గుర్తించేందుకు జూన్ 19 తేదీ నుండి జూలై 3వ తేదీవరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారని, 40 సంవత్సరాల లోపు వయస్సుగల ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్మూలనకు సహకరించాలని కోరారు. సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలనా మిషనులో బాగంగా ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లు, ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని 40 సంత్సరాలలోపు వయ స్సు గల గిరిజన ప్రాంత ప్రజలందరూ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని, 40 సంవత్సరాల లోపు వయస్సుగల ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, సికిల్ సెల్ క్యారియర్లను గుర్తించి వారి మధ్య వివాహాలను నిరోధించాలని తెలిపారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ. శివకుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికి 100 మందికి చికిత్స అందిస్తున్నామని, గత మూడు రోజులుగా జరిపిన పరీక్షలలో 214 మందిలో ఈ లక్షణాలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. దీర్ఘకాలం కామెర్లు ఉండటం, రక్తహీనతతో శరీరం పాలిపోయి ఉండటం, కాళ్లు, చేతుల వేళ్లు వాపుతో వంపు తిరిగి ఉండటం గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ఎపిఓ పి. మురలీధర్, ట్రైబల్ వెల్ఫర్ ఉప సంచాలకులు రుక్మాంగదయ్య, ఐటీడీఏ మేనేజరు యు.వి.పద్మనాభరాజు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు సత్యసాయి భక్తుల ఆశీర్వచనం



నరసన్నపేట, జూన్ 19, మేజర్‌న్యూస్: నరసన్నపేట మారుతి నగర్ సత్యసాయి మందిరం భక్తజన మండలి జోనల్ కన్వీనర్ ఊన్న నారాయణమూర్తి ఆధ్వర్యంలోని సాయి భక్తులు నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తిని కలిసి సత్య సాయి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా సన్మానం నిర్వహించి, పుష్పగుచ్చం అందించిశుభాకాంక్షలు తెలియజేశారు.

# కార్యాలయం లేదు, ఉద్యోగులూ లేరు..

### కమిషనర్ రాజీనామాతో 12వ పీఆర్సీ కథ ముగిసింది!

నరసన్నపేట, జూన్ 19, మేజర్‌న్యూస్: ఉద్యోగుల పీఆర్సీ విషయంలో గత ప్రభుత్వం చేసిన మోసాలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఎలాంటి సిఫార్సు చేయకుండానే అసలు ఉద్యోగుల నుంచి ఒక్క విజ్ఞాపన పత్రాన్ని తీసుకోకుండానే 12వ పీఆర్సీ కథ ముగిసిపోయింది. ఈ నెల 14 తేదీన పీఆర్సీ కమిషనర్, విశ్రాంత ఐఎఎస్ అధికారి మన్మోహన్ సింగ్ ఆ పదవి నుంచి తప్పుకొన్నారు. తనను రిలీవ్ చేయాల్సిందిగా సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్?కు లేఖ రాశారు. గతేడాది ఉద్యోగ సంఘాలతో వైసీపీ ప్రభుత్వం చర్చలు 12వ పీఆర్సీ ప్రకటన కమిషనర్ గా మన్మోహన్ సింగ్ నియామకం కమిషన్ ప్రకటించారే గానీ, కమిషన్ లో ఉద్యోగులను నియమించలేదన్న మన్మోహన్, ఉద్యోగులు లేకపోవడంతో పని ప్రారంభించలేకపోయామని వెల్లడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 12వ వేతన సవరణ సంఘం (పీఆర్సీ) కమిషనర్ మన్మోహన్ సింగ్ నేడు తన పదవికి రాజీనామా చేశారు. ఏపీ సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్ కు తన రాజీనామా లేఖను పంపించారు. వ్యక్తిగత కారణాల రీత్యా తనను రిలీవ్ చేయాలని మన్మోహన్ సింగ్ కోరారు. 2023లో తనను పీఆర్సీ కమిషనర్ గా నియమించారని, అయితే కమిషన్ ప్రకటించారే గానీ, కమిషన్ కు ఉద్యోగులను కేటాయించలేదని తెలిపారు. ఉద్యోగులు లేనందున కమిషన్ పని ప్రారంభించలేకపోయిందని వివరణ ఇచ్చారు.నాడు ఉద్యోగ సంఘాలతో చర్చలు, వారి డిమాండ్ల మేరకు వైసీపీ ప్రభుత్వం 12వ పీఆర్సీ ప్రకటించింది. ఉద్యోగులకు ఫిట్ మెంట్ ఖరారు, నూతన పే స్కేల్ అమలు తదితర అంశాలపై ఈ కమిషన్ సిఫారసు చేయాల్సి ఉంది. ఇప్పుడు కమిషనర్ గా మన్మోహన్ సింగ్ రాజీనామాతో కమిషన్ ఉనికే ప్రశ్నార్థకమైంది.

## బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించే విధంగా బాధ్యత తీసుకోవాలి

### నగరపాలక సంస్థ కమిషనర్



విజయనగరం టౌన్, జూన్ 19, మేజర్‌న్యూస్: బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించే విధంగా బాధ్యత తీసుకోవాలని ఎడ్యుకేషన్ కార్యదర్శులకు నగరపాలక సంస్థ కమిషనర్ ఎంఎం నాయుడు ఆదేశించారు. ఈ మేరకు నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు సచివాలయం కార్యదర్శులు మరియు నగర పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఆయన మాట్లాడుతూ బడి బయట ఉన్న పిల్లలను గుర్తించే భాధ్యత ఎడ్యుకేషన్ కార్యదర్శులదే నని అన్నారు. ప్రతి హ్యాబిటేషన్ పరిధిలో ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని ఆ కమిటీ సహకారంతో గుర్తించిన వారిని బడిలో చేర్పించే విధంగా చూడాలన్నారు. అలాగే పిల్లల తల్లిదండ్రులలో కూడా సంపూర్ణ చైతన్యం తీసుకురావాలన్నారు. నూతనంగా బడిలో చేరిన పిల్లల సామర్థ్యాల మదింపును చేపట్టాలన్నారు. వయసుకు తగిన తరగతిలో చేర్పించి ఆ తరగతి స్థాయి అందుకునేందుకు బ్రిడ్జి కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించడమే కాకుండా బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేరే విధంగా చూడాలన్నారు. బడిలో చేరిన పిల్లలకు అవసరమైన పుస్తకాలు విద్యా కిట్లులను అందించడమే కాకుండా ప్రోత్సాహకాలు కూడా అందుతాయన్న విషయాన్ని తల్లిదండ్రులకు సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. అందరి సహకారంతో శతశాతం బడి ఈడు పిల్లలు పాఠశాలలో చేరే విధానానికి కృషి చేయాలి అన్నారు. పిల్లలు పని లోకి కాకుండా బడిలో ఉండాలన్న ప్రభుత్వ ఉద్దేశానికి తగ్గట్లుగా "నేను బడికి పోతా" అన్న నినాద కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు ఆనందమూర్తి, సత్యవతి, నగర పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబివి ఇన్చార్జి,ఐసిడిఎస్ సూపర్వైజర్ పాల్గొన్నారు.

## సచివాలయాల ద్వారా మరింత సేవలు అందే విధంగా చూడాలి

### : నగరపాలక సంస్థ కమిషనర్



విజయనగరం టౌన్, జూన్ 19, మేజర్‌న్యూస్: సచివాలయాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన పౌర సేవలు అందే విధంగా చూడాలని కార్యదర్శులకు నగరపాలక సంస్థ కమిషనర్ ఎంఎం నాయుడు ఆదేశించారు. ఈ మేరకు ఈరోజు నగరంలోని పలు సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, ప్రజా ఫిర్యాదుల నమోదు, రిజిస్టర్ల నిర్వహణ, అందిస్తున్న పౌర సేవలపై ఆరా తీశారు.విధులలో నిర్లక్ష్యంగా ఉన్న కార్యదర్శుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. 21, 22 నెంబర్ సచివాలయాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సచివాలయాల ద్వారా మరింత మెరుగైన పౌర సేవలు అందాలని అన్నారు. ముఖ్యంగా ప్రజా ఫిర్యాదులను స్వీకరించి నమోదు చేసి వాటి పరిష్కారానికి చొరవ చూపాలని కార్యదర్శులకు ఆదేశించామన్నారు. సచివాలయాల పరిధిలో అనునిత్యం క్షేత్ర పరిశీలనలు చేస్తూ స్థానిక సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించామన్నారు.

ప్రధాన రహదారులు, వీధులలో భవన వ్యర్థాలు వేసినట్లయితే అట్టి వారిపై చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే నీటి నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రజారోగ్య అధికారులకు తెలపాలన్నారు. ప్రతి ఇంటి సెప్టిక్ ట్యాంకు గొట్టాల పైన తెరలు అమర్చే విధంగా ప్రజలలో మరింత చైతన్యం తీసుకురావాలన్నారు. తడి చెత్త పొడి చెత్త నిర్వహణపై ప్రజలలో అవగాహన వచ్చిందని అయితే ఎప్పటికప్పుడు గుర్తు చేస్తూ ఘన వ్యర్థ పదార్థాల వర్గీకరణ ఆవశ్యకతను వివరించాలన్నారు. ఇంటింటి చెత్త సేకరణకు ప్రజల సహకరించాలన్నారు. వీధులలో కుక్కల సంచారం పట్ల కార్యదర్శులు దృష్టి సారించాలన్నారు. తప్పనిసరిగా వీధి కుక్కలకు వ్యాక్సినేషన్ అయ్యేవిధంగా చూడాలన్నారు. అనంతరం ఆచంట గార్డెన్ నిర్వహణ పనితీరును ఆయన పరిశీలించారు. లోపాలను గమనించి అక్కడున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# విపత్తులపై అవగాహన పెంచాలి

### డి.ఆర్.ఓ ఎస్.డి అనిత



విజయనగరం బ్యూరో, జూన్ 19, మేజర్‌న్యూస్: విపత్తులు సంభవించినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాల పై ప్రజలందరికీ అవగాహన కలిగించాలని డి.ఆర్.ఓ అనిత తెలిపారు. బుధవారం జాతీయ విపత్తుల బృందం తో ఆమె ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో పలు ప్రాంతాలలో అవగాహనా సదస్సుల కోసం ఎంపిక చేయడం జరిగిందని, షెడ్యూల్ ప్రకారంగా అక్కడి ప్రజలంతా ఈ అవగాహనా సదస్సుల్లో పాల్గొనేలా రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించు నిమిత్తం 2024-25 లో భాగంగా ఎన్.డి.ఆర్.ఎఫ్ ఇన్స్పెక్టర్ జనరల్ డ్యూటీ ఎస్. కె. బెహర వారి అధ్యక్షతన 16మంది సిబ్బందితో కూడిన బృందం విజయనగరం జిల్లాలో గల విపత్కర పరిస్థితులు సంభవించు గ్రామాలలో అవగాహన కల్పించేందుకు గాను తే. 18.06.2024 నుండి 04.07.2024 వరకు పర్యటించునున్నట్లు తెలిపారు. సదరు బృందం ప్రకృతి వైపరిత్యాల ద్వారా సంభవించు హానికరం కలిగించే అంశములపై మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని అన్నారు. వరదలు, తుఫాన్లు, అగ్నిప్రమాదములు, భూకంపాలు, గుండె పోటు సంభవించేటప్పుడు పిడిగులు పడే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామాల్లో అవగాహనా కలిగిస్తారని తెలిపారు. విజయనగరం జిల్లాలో గంట్యాడ, గజపతినగరం, నెల్లిమర్ల, విజయనగరం, పూసపాటిరేగ, భోగాపురం ,సంతకవిటి, వంగరమరియుబొబ్బిలి మండలాల్లో గల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశం లో జిల్లా విపత్తుల శాఖ పి.డి తారక రామా రావు, తహసిల్దార్ రత్నం, సూపరింటెండెంట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాలూరు ఏరియా ఆసుపత్రిని సందర్శించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి

### -వైద్య సేవలపై ఆరా
### -పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



సాలూరు, జూన్ 19, మేజర్‌న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు ఏరియా ఆసుపత్రిని బుధవారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు గుమ్మడి సంధ్యారాణి సందర్శించారు. ఆసుపత్రిలో రోగులకు ప్రభుత్వ అందిస్తున్న సేవలు ఏ విధంగా అందుతున్నాయని మంత్రి గుమ్మడి సంధ్యారాణి అడిగి తెలుసుకున్నారు. పేదలకు సక్రమమైన సరైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళుతుంది మా ప్రభుత్వం అని అన్నారు. వైద్యులు సేవా దృక్పథంతో పనిచేయాలని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో గిరిజనలుకు మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నియోజకవర్గానికి 2019లో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. సాలూరులో 2019లో మా ప్రభుత్వం శంకుస్థాపన చేయబడిన కొత్త ఆసుపత్రిని మా ప్రభుత్వం ప్రారంభిస్తుం దని తెలిపారు. గత ప్రభుత్వం మాటలే కానీ అభివృద్ధి ఎక్కడ చెయ్యలేదు అని ఆరోపించారు.

గత ప్రభుత్వం హయాంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడగానే ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వ్యక్తి వికాసానికి ఆధ్యాత్మికత పునాది: ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి

నరసన్నపేట, జూన్ 19, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణంలోని ఇందిరానగర్ హట్కో కాలనీ ప్రాంతంలో కొలువైయున్న గణపతి ఆలయాన్ని స్థానికుల కోరిక మేరకు సందర్శించి నూతనంగా ఏర్పాటుచేసిన మైక్ సెట్ ను ప్రారంభించిన శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలు మానవుని సంస్కృతి సాంప్రదాయాలను ప్రభావితం చేస్తాయని, దైవ నామస్మరణ, ఆధ్యాత్మిక ప్రవచనాలు వినడం ద్వారా ప్రతి వ్యక్తులను మార్పులు సంభవిస్తాయని, మానవుని నైతిక ప్రవర్తనలో, మానసిక పరివర్తనలో దైవ శక్తి ప్రేరణ కలిగిస్తుందని ఆధ్యాత్మికత వ్యక్తి ప్రవృత్తిగా మారుతుందని మానసిక ప్రశాంతత కలుగుతుందని, వ్యక్తి వికాసానికి ఆధ్యాత్మికత పునాది అని శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, ప్రజలు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బంగారు వ్యాపారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి

### : సీపీఎం నాయకులు



బొబ్బిలి, జూన్ 19, మేజర్‌న్యూస్: నకిలీ బంగారాన్ని అమ్మిన వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పి. శంకరరావు డిమాండ్ చేశారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బొబ్బిలి లో బంగారు వ్యాపారులు నకిలీ బంగారాన్ని అమ్మి ప్రజలను మోసం చేస్తున్న ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గతంలో శ్రీలక్ష్మి జ్యువెలరీ షాపు యజమాని కోమటిపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలను చేసిన మోసం బయట పడగా నేడు గొల్లాది వృద్ధురాలను సుధా జ్యువెలరీ షాపు యజమాని చేసిన మోసం బయట పడిందన్నారు. తక్షణమే విజిలెన్స్, ఆదాయపన్ను శాఖ అధికారులు, పోలీసులు స్పందించి నకిలీ బంగారం అమ్మకాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో పోరాటం చేస్తామన్నారు.

## విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు

### కొప్పెర్ల సచివాలయం పరిశ్రమలో ఎంపీడీవో రాధిక వెల్లడి



[illegible], జూన్ 19, మేజర్‌న్యూస్: విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో రాధిక హెచ్చరించారు. మండలంలోని కొప్పెర్ల గ్రామ సచివాలయాన్ని ఎంపీడీవో రాధిక మండల పంచాయతీ విస్తరణ అధికారి శ్రీనివాస్ తో కలిసి బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది హాజరు వివరాలు, దస్త్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది విధిగా సమయపాలన పాటించాలని, క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్యం,స్వచ్ఛ జలాలు ప్రజలకు అందే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శి ఉమా కు దిశా నిర్దేశం చేశారు.అనంతరం శుద్ధ జలాలకు సంబంధించి పరీక్షలు నిర్వహించారు.

## ఉపాధి పనులు వేగవంతం చేయాలి

### : ఎంపిడిఓ రవికుమార్



బొబ్బిలి, జూన్ 19, మేజర్‌న్యూస్: మండలం లోని ప్రతి గ్రామంలో ఉపాధి పనులు వేగవంతం చేయాలని ఆయా ఫీల్డ్ అసిస్టెంట్లు ను ఎంపిడిఓ పి. రవికుమార్ ఆదేశించారు.ఈ మేరకు ఆయన బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అందరి ఫీల్డ్ అసిస్టెంట్లు తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులు చేయడములో ప్రగతి సాధించాలని కోరారు. హార్టికల్చర్ పథకము అమలు చేయుటకు గాను పలు సూచనలు స్థానిక ఎంపిడివో, జేఇ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యవర్తిత్వము శిక్షణలో రెండవ రోజు



శ్రీకాకుళం, జూన్ 19, మేజర్‌న్యూస్: కక్షి దారుల మధ్య ప్రతికూల పరిస్థితులు నుండి అనుకూల పరిస్థితులు మార్చ గలిగే శక్తి ఒక్క మధ్యవర్తికే సధ్యపడుతుంది. గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశం మేరకు శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షులు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ జునైద్ అహ్మద్ మౌలానా, సుప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వం మరియు సంధి ప్రాజెక్ట్ కమిటీ 18-06-2024 నుండి 22-06- వరకు మధ్యవర్తిత్వ భావన, సాంకేతికతలపై 40 గంటల మధ్యవర్తిత్వ శిక్షణా కార్యక్రమంలో భాగంగా మొదట కక్షిదారులు చెప్పేదంతా వినాలి అప్పుడే వారు పూర్తిగా మీడియటర్ మధ్య నమ్మకం మొదలు అవుతుంది అని అలా చేయడం వలన వీరి మధ్య మంచి సమాచారం అందుతుంది అని వారి యొక్క బాధలు అన్ని సవివరంగా విని వాటిని విశ్లేచించడానికి మధ్యవర్తి కి దోహధపడుతుంది అని తెలిపి మధ్యవర్తిత్వ న్యాయవాదులుకు పూర్తిగా అర్థం అయ్యే విదముగా పవర్ పాయింట్ ని ఉపయోగించి తరగతులను తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ ఆర్ సన్యాసినాయుడు జి శషీదేవి, సీనియర్ ట్రైనర్, తమిళనాడు, సుదర్శన సుందర్, సీనియర్ ట్రైనర్, తమిళనాడు మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గోండు శంకర్ ఆధ్వర్యంలో 427వ రోజు కొనసాగుతున్న అన్నా క్యాంటీన్



శ్రీకాకుళం, జూన్ 19, మేజర్‌న్యూస్: అన్న కాంటీన్ల పునఃప్రారంబానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుండగా, నగరంలో గొండు శంకర్ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నా క్యాంటీన్ కొనసాగుతోంది. నేటికీ 427 రోజులుగా నిరంతరాయంగా ఏడురోడ్ల కూడలి, పాతబస్టాండ్ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న క్యాంటీన్ నిత్యం వందలాదిమంది ఆకలి తీరుస్తోంది. నగరంలోని ఆనాధలు, యాచకులతొ పాటు వివిధ పనులపై నగరానికి వచ్చేవారికి సైతం ఆకలి తీరుస్తూ అన్నాకాంటీన్ మన్ననలు పొందింది.

## ఐ.ఎ. ఎస్. కంపెనీ ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు బ్యాగ్స్, బట్టలు పంపిణీ



**భీమునిపట్నం, జూన్ 19, మేజర్‌న్యూస్:** ఐ. ఎ. ఎస్. కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యాలయ సమావేశంలో కరుబుక్త సంజీవరావు తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలకు స్కూల్ బ్యాగ్స్, బట్టలు అంద జేశారు. ఈ కార్యక్రమం లో కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

## భీమిలి రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు



**భీమునిపట్నం, జూన్ 19, మేజర్‌న్యూస్:** రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా భీమిలి బ్యాంకు కాలనీ కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నందు పుట్టినరోజు వే డుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఏపీసీసీ జనరల్ సెక్రెటరీ గాదం మహేష్, 6 వార్డు అధ్యక్షులు గౌత మ్, 3వార్డు రజినీకాంత్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పాడి పశువులు దొంగలించి పొట్ట కొట్టారు

### పెద్ద మధుము కల్లాల వద్ద రెండు జెర్సీ ఆవులు చోరీ



**చోడవరం, జూన్ 19, మేజర్‌న్యూస్:** చోడవరం-గజపతినగరం ప్రధాన రహదారి పెద్ద మధుము కల్లాల వద్ద మంగళవారం రాత్రి రెండు జెర్సీ ఆవులు చోరీ అయ్యాయి. అంబేరుపురం గ్రామానికి చెందిన శరగడం రామారావు, శరగడం నరసింగరావుకు చెందిన పాడి ఆవులను గుర్తు తెలియని దుండగులు తోలుకు పోయారు. దీనికి సంబంధించి బాధితులు అందించిన సమాచారం ఇలా ఉంది. రోజు లాగే మంగళవారం వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వెళ్ళిపోయామని. తెల్లవారుజామున చూసేసరికి పాడి ఆవులు రెండు కనబడలేదు అన్నారు. దుండగులు మరొక రెండు ఆవులు చోరీకి ప్రయత్నం చేశారని, అవి లొంగక పోవడంతో వదిలి వేశారన్నారు. బొలెరో లాంటి గూడ్స్ వాహనంలో ఆవులను తరలించి ఉంటారని బాధితులు భావిస్తున్నారు. మంగళవారం నాడు మధ్యాహ్నం నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కల్లాల సమీపంలో తెచ్చాడటం చూసామని, ఇలా జరుగుతుందని ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు కలిసి రాకపోయినా, పాడి పశువులను నమ్ముకుని బ్రతుకుతున్నామని, ఆవులను చోరీ చేసి మా పొట్ట కొట్టారని బాధితులు విలపించారు.ఒక్కొక్క ఆవు ఖరీదు సుమారుగా 50 నుంచి 60 వేలు ఉంటుందని, బుధవారం ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి కళ్యాణం



**అనకాపల్లి, జూన్ 19, మేజర్‌న్యూస్:** స్థానిక గవరపాలెం శతకంపట్టు శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయములో సప్తమ వార్షికోత్సవం సందర్భంగా బోగాపురపు వెంకటరమణ (బాబు) ఆధ్వర్యంలో ఆలయ సప్తమ వార్షికోత్సవ వేడుకలు బుధవారం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రముఖ బిల్డర్ సంఘ సేవకుడు కాండ్రేగుల నాయుడు భాగ్యలక్ష్మి దంపతులు పలువురు మహిళలతో పసుపు కుంకాలు సమర్పించారు. దుర్గా మల్లేశ్వర స్వామి విగ్రహానికి మంగళ స్నానాలునిర్వహించి అంగరంగ వైభవంగా శ్రీ దుర్గ మల్లేశ్వర స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. భీశెట్టి సంతోష్ కోమలి, పోలమరశెట్టి వెంకట సూర్యనారాయణ నవ్య దంపతులు ఈ కళ్యాణంలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్రి సన్యాసినాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ కమిటీ సభ్యులు, శ్రీ గౌరీపరమేశ్వరుల కమిటీ సభ్యులు, శ్రీ మరిదిమాంబ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రాపౌట్స్ లేకుండా చూడండి

### ఎం ఈ ఓ, కే .సత్యనారాయణ



**కే కోటపాడు, జూన్ 19, మేజర్‌న్యూస్:** కే .కోటపాడుమండలం లో నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా కే. కోటపాడు మండలంలో గల ఏ .కోదూరు గ్రామంలో విద్యార్థులు ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బంది ఏఎన్ఎంలు తల్లిదండ్రులు తో ర్యాలీ కండక్ట్ చేయడం జరిగింది .బడి ఈడు గల పిల్లలందరూ బడిలోనే కొనసాగాలని డ్రాప్ అవుట్స్ ఉండరాదని అందరి పిల్లలు బడికి హాజరు కావాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరము మండల విద్యాధికారి కే .సత్యనారాయణ మాట్లాడుతూ ఎక్కడ డ్రాపౌట్స్ ఉండరాద ని వారిని గుర్తించి వెంటనే బడిలో జాయిన్ చేయాలని ప్రతి హ్యాబిటేషన్ లో డ్రాప్అవుట్స్ జాయిన్ చేసి డ్రాపౌట్ రహిత గ్రామంగా ప్రకటించాలని ఇందుకు తల్లి దండ్రులు గ్రామ పెద్దలు అంగన్వాడీ టీచర్లు అన్ని డిపార్ట్మెంట్లు సహకరించి అందర్నీ బడిలో జాయిన్ అయినట్లు వారు కొనసాగునట్లు కృషి చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ కోదూరు ఇన్చార్జి హెచ్ఎం బి .ప్రసాద్, ఎంఈఓ 2 డివిడి ప్రసాద్, ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్, వెల్ఫేర్ అసిస్టెంట్, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆహ్లాదం కొరకే పార్కుల అభివృద్ధి

### జివిఎంసి కమీషనర్ సిఎం సాయికాంత్ వర్మ



**విశాఖపట్నం, జూన్ 19, మేజర్‌న్యూస్:** నగర ప్రజల ఆహ్లాదం కొరకు పలు పార్కులను జివిఎంసి అభివృద్ధిపరచి ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావడం జరుగుచున్నదని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ 2వ జోన్ పరిధిలోని ముడసర్లోవ వద్ద చిల్డ్రన్ పార్క్, ఐటీ సెజ్ సమీపం లో తారకరామా నగర్ లేఅవుట్ వద్ద ఐటి పార్కు, టెన్నిస్ కోర్టు పార్కుల పనులను జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ముడసర్లోవ పాత నర్సరీ ప్రదేశం లో నిర్మిస్తున్న చిల్డ్రన్ పార్క్ పనులను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ముడసర్లోవ చిల్డ్రన్ పార్కులో వాకింగ్ ట్రాక్ ను పరిశీలించి, వాకింగ్ ట్రాక్ కు అడ్డంగా ఉన్న చెట్లకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా మరోచోటికి మార్పు చేయాలని, పార్కును పూర్తిగా పిల్లల కొరకు నిర్మించడం జరుగుచున్నదని, పిల్లల ఉల్లాసానికి, ఆనందాలకు అనుగుణంగా ఆహ్లాదకరంగా ఉండేటట్లు పర్యావరణహిత వస్తువులతో పిల్లల ఆటలకు, కార్యకలాపాలకు ఆట పరికరాలను, మరుగుదొడ్లును ఏర్పాటు చేసి అందంగా తీర్చిదిద్ది పార్కును అందుబాటులోనికి తీసుకురావాలని పర్యవేక్షక ఇంజినీరు శాంసన్ రాజును కమీషనరు ఆదేశించారు. తదుపరి ముడసర్లోవ డంపింగ్ యార్డ్ వెనుక నూతనంగా ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం ఐటీ సెజ్ సమీపంలో తారకరామా నగర్ లేఅవుట్ వద్ద ఐటి పార్కును, టెన్నిస్ కోర్టు పార్కులను పరిశీలించి పనులు వేగవంతం చేసి, ప్రజలకు పార్కులను అందుబాటులోకి తీసుకురావాలని పర్యవేక్షక ఇంజనీర్ శాంసన్ రాజును ఆదేశించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ 2వ జోనల్ కమిషనర్ శైలజ వల్లి, కార్యనిర్వాహక ఇంజనీరు శాంతిరాజు, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ కిషోర్, ఉపకార్య నిర్వాహక ఇంజనీర్ వంశీ, సహాయక ఇంజనీరు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

### 'నేను బడికి పోతా' కార్యక్రమములో భాగంగా

## పాఠశాల విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్స్ అందజేత



**తగరపువలస, జూన్ 19, మేజర్‌న్యూస్:** స్థానిక ఒకటవ వార్డు, జి. వి.యం. సి. ప్రాథమిక పాఠశాల, బంగ్లామెట్ట నందు జరిగిన స్టూడెంట్స్ కిట్స్ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు నిర్వహించిన "నేను బడికి పోతా" కార్యక్రమంలో తగరపువలస టౌన్ ప్రెసిడెంట్ తమ్మిన సూరిబాబు విద్యార్థులందరికీ ప్రభుత్వం అందించిన స్టూడెంట్స్ కిట్స్ అందజేశారు. ఈ స్టూడెంట్స్ కిట్స్ లో పాఠ్యపుస్తకాలు, బెల్టులు, బ్యాగులు తదితర విద్యా సంబంధిత సామాగ్రిని అందజేశారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందని ఆయన తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను పాఠశాలకు క్రమం తప్పకుండా పంపించాలని మాట్లాడారు. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ స్టూడెంట్స్ కిట్స్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వైస్ ప్రెసిడెంట్ దొంతల పైడిరాజు, యూత్ ప్రెసిడెంట్ గరే సదానంద, పందిరి నాని బాబు, కొప్పల కృష్ణ తదితర నాయకులతో పాటు ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక, పిన్నింటి నాగమణి తదితరులు పాల్గొన్నారు. భీమునిపట్నం: జీవీఎంసీ 4వ వార్డు మంగమరిపేట జడ్పీ హై స్కూల్ లో 4వ వార్డు ఆధక్షులు పాసి నరసింగరావు ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలుకి బుక్స్, బ్యాగ్లు పంపిణీ చేయటం జరిగింది. ఈకార్యక్రంలో కె. నగరపాలెం సీనియర్ నాయకులు గరికిన ఎల్లయ్య, వాసుపల్లి ఎల్లయ్య, వాసుపల్లి నరిసంగరావు, దౌలపల్లి ఎల్లయ్య, మారాజు. బుద్దల రవి, దూడ రమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎందుకు ఓడారో మీ మనసాక్షిని అడగండి

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**భీమునిపట్నం, జూన్ 19, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎందుకు ఘోర ఓటమిని చవిచూడాల్సి వచ్చిందో ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు బదులిచ్చారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజు మీడియాతో మాట్లాడారు. ఈవిఎమ్ లలో అవకతవకలు జరిగాయని, జనాలను మభ్యపెట్టి మోసంతో గెలిచారని పదేపదే డోలు వాయిస్తున్న జగన్ రెడ్డికి గంటా నూకరాజు పలు సూచనలు చేసారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎందుకు ఓడారో రామతీర్థంలో తెగిన శ్రీరాముని తలను అడుగని, అంతర్వేదిలో కాలిపోయిన రధాన్ని అడుగని, కనకదుర్గమ్మ గుడిలో మాయమైన నగలను అడుగని అన్నారు. అంతేకాకుండా మాస్క్ లు కావాలని అడిగిన డా. సుధాకర్ ని, కల్తీ మద్యం తాగి చనిపోయిన కుటుంబాలను, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక రోడ్డున పడ్డ యువతను అడగాలని చెప్పారు. అన్న క్యాంటీన్లను మూసివేస్తే ఆకలితో అలమటిస్తున్న పేద ప్రజలను అడుగని చెప్పారు. చంపబడ్డ నీ బాబాయ్ ని అడుగు. వదిలేసిన నీ తొడపుట్టిన చెల్లమ్మను, మీ అమ్మను అడుగని చెప్పారు. ఐదేళ్లుగా నువ్వు చెప్పిన మూడు రాజధానులను అడుగని అన్నారు. నెల జీతం వస్తుందో రాదో అని మానసిక వత్తిడికి గురైన ప్రభుత్వ ఉద్యోగులను అడగాలని సూచించారు. విశాఖను రాజధాని చేస్తానని మాయమాటలు చెప్పి గంజాయికి రాజధానిగా చేసిన నీ అంతరాత్మను అడుగని చెప్పారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయిస్తే ప్రపంచ వ్యాప్తంగా బాబుకు మద్దతుగా రోడ్డెక్కిన జనాలను అడుగు ఎందుకు ఓడిపోయారో నీకే అర్ధమవుతుందని చెప్పారు. 500 కోట్ల రూపాయల ప్రజాధనంతో ఋషికొండలో నిర్మించిన నీ కళల ప్యాలస్ ను అడిగితే బాగుంటుందని గంటా నూకరాజు దాటిగా బదులిచ్చారు. రాష్ట్రాన్ని ఈ ఐదేళ్లలో 20 ఏళ్ళు వెనక్కి తీసుకెళ్లి ఇంకా సిగ్గు లేకుండా ఎందుకు ఓడిపోయామో రివ్యూలు చేసుకుంటున్నారని, ఇంకా ఎన్నాళ్ళు ప్రజలను మోసం చేస్తారని చెప్పారు. 2019 లో గెలిస్తే ఈవిఎమ్ సూపర్ అన్నావు. ఇప్పుడు ఘోరంగా ఓడిపోతే బ్యాలెట్ బెటర్ అని కాకమ్మ కబుర్లు చెబుతున్నారని ఇక ఆపండి మీ నాటకాలు అని గంటా నూకరాజు అన్నారు.

# విజయవంతమైన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

### రోగులను పరీక్షించిన శంకర్ ఫౌండేషన్ వైద్యులు



**నర్సీపట్నం, జూన్ 19, మేజర్‌న్యూస్:** స్థానిక షిరిడి సాయి సేవా సమాజ్ ఆధ్వర్యంలో విశాఖలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వైద్యులతో స్థానిక సాయిబాబా గుడి వద్ద బుధవారం నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఉదయం 9 గంటలకు మొదలైన శిబిరం మధ్యాహ్నం రెండు గంటల వరకు కొనసాగింది. శంకర్ ఫౌండేషన్ కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ శ్రీనిజ రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో 102 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, ఆపరేషన్లు అవసరమైన 38 మందిని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా వైద్యురాలు శ్రీనిజ మాట్లాడుతూ, సర్వేంద్రియాణం నయనం ప్రధానం అన్న చందంగా మానవ జీవితంలో కన్ను ఒక ప్రత్యేక విలువైన అవయవమని, కంటి విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఏమాత్రం చూపు మందగించినా వెంటనే కంటి వైద్యులను సంప్రదించాలన్నారు. శిబిరాన్ని ఏర్పాటు చేసిన షిరిడి సాయి సేవా సమాజ్ సభ్యులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవాసమాజ్ ప్రతినిధి లంక ఈశ్వరరావు, పి రామారావు, ఆలయ అర్చకులు ఎం రాజేష్, శంకర్ ఫౌండేషన్ క్యాంప్ మేనేజర్ అరుణ్ కుమార్, కోఆర్డినేటర్ సతీష్, షిరిడి సాయి సేవా సమాజ్ సభ్యులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే అయ్యన్న ఎఫెక్ట్ తో ఇందిరా

## కూరగాయల మార్కెట్‌కు మోక్షం



**నర్సీపట్నం అర్బన్, జూన్ 19, మేజర్ న్యూస్:** గత కొన్ని సంవత్సరాలుగా ఇంది రా కూరగాయల మార్కెట్టును శుభ్రపరచపోవడంతో మార్కెట్లో పారిశుద్యం లోపించి ప్రజల ఎంతో ఇబ్బంది పడుతున్నారు. పలు దినపత్రికలలో ఎన్నోసార్లు వార్తలు ప్రచురించినప్పటికీ పురపాలక సంఘం అధికారులు సిబ్బంది పట్టించుకోలేదు మార్కెట్లో తీవ్ర సమస్యగా మారినప్పటికీ సమస్యను పరిష్కరించడానికి పూనుకోలేదు. కూరగాయల మార్కెట్ కు వస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు డంపింగ్ యార్డ్ తలపించే విధంగా మురుకు కూపంగా మారిపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడేవారు గత పాలకులు కనీసం మార్కెట్ వైపు కన్నెత్తి చూడలేదు దీనితో పందులు. కుక్కలు మార్కెట్లో పెరిగిపోయి చాలా ఇబ్బందులు పడ్డారు నర్సీపట్నం నూతన శాసనసభ్యులుగా అయ్యన్నపాత్రుడు ఎన్నిక కావడంతో అధికారుల్లో చలనం మొదలయ్యింది సమస్యను పరిష్కరించడానికి కమిషనర్ సానిటరీ ఇన్స్పెక్టర్ తన సిబ్బందితో జెసిబిలు ట్రాక్టర్లతో మార్కెట్ను హుటాహుటిన క్లీన్ చేపించి చెత్తను తరలించారు ప్రజలందరూ పాలనంటే ఇదే కదా అంటూ అయ్యన్నపాత్రులను పొగడలతో ముంచెత్తారు. నిన్న అభివృద్ధి కార్యక్ర మాలపై అధికారులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన అయ్యన్న పాత్రుడును గమ నించిన అ ధి కా రు లు పట్టణము ను శుభ్ర వ ర చ డం లో బిజీగా ఉన్నారు.



## చోరీ జరిగిన వారం రోజుల్లో నిందితుల అరెస్టు

### సొత్తు స్వాధీనం



**రావికమతం,జూన్ 19, మేజర్‌న్యూస్:** చోరి జరిగిన వారం రోజులు లోపు నిందితులను అరెస్టు చేయడంతో పాటు చోరీ సొత్తు కూడా స్వాధీనం చేసుకున్న రావికమతం పోలీస్ సిబ్బందిని కొత్తకోట సిఐ అప్పలనాయుడు అభినందించారు. బుధవారం రావికమతం పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో సీఐ మాట్లాడుతూ ఈనెల 12 రాత్రి రావికంతం మండలం తట్టబంద పంచాయ తీ ఎల్ ఎన్ పురం గ్రామానికి చెందిన బోడీబాల అర్జున్ ఇంటి తలుపు తెరిచి ఆరుబయట నిద్రిస్తుండగా ఇంటి లోపలికి ప్రవేశించిన దొంగలు ట్రంక్ పెట్టి లో ఉన్న పావు తక్కువ మూడు తులాలు బంగారం, 27 తులాల వెండి, 4 మొబైల్ ఫోన్లు, రెండు పవర్ బ్యాంక్ లు దొంగిలించి పరారయ్యారు. వస్తువులు పోయిన విషయాన్ని గుర్తించిన ఇంటి యజమాని ఈనెల 13న రావికమతం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పాత నేరస్తులపైన నిఘా ఉంచిన పోలీస్ సిబ్బందికి స్పష్టమైన సమాచారం మేరకు కొత్తకోట గ్రామానికి చెందిన ఎద్దు రాజు (యేసు), శ్రావణ్ కుమార్, మణికంఠ చోరీ సొత్తును చోడవరంలో అమ్మకానికి తరలిస్తున్నట్టు సమాచారం అందింది. ఈ మేరకు మేడివాడలో మాటువేసి నిందుతులను అదుపులోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుకొని చోరీ సొత్తు స్వాధీనం చేశారని తెలిపారు ఈ చోరీకి సంబంధించి మణికంఠ పరారు లో ఉన్నారని అతను వద్ద బంగారం బిళ్ళ , వెండి ఉందన్నారు. ఈ పత్రికా సమావేశంలో ఎస్సై ధనుంజయ నాయుడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 36 కేజీల గంజాయిని ముగ్గురు అరెస్ట్



**జి.మాడుగుల, జూన్ 19, మేజర్‌న్యూస్:** మండలంలో స్థానిక పోలీసులు వాహన తనిఖీలు చేస్తున్న సమయంలో గిరిజన ప్రాంతం నుండి మైదాన ప్రాంతానికి అక్రమంగా తరలిస్తున్న రెండు గజాన్ని స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు . దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని పెద్ద లోచలి పంచాయతీ సిందుగుల గ్రామం నుండి బొలెరో వాహనం ద్వారా 36 కీలలో ఎందు గంజాయి తరలిస్తుండగా బంధ వీది జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు పట్టు కున్నారు. గంజయితో పెట్టు బద్ద వారిలో గోకాడ వరాహమూర్తి, డోకల అప్పారావు వీరిద్దరూ చీడికాడ మండలం అనకాపల్లి జిల్లా చెందినవారు కాగా కోడా రామకృష్ణ సింధుగుల గ్రామం పెద్దలొచిలి పంచాయతీకి చెందిన వ్యక్తి అని ఎస్సై శ్రీనివాస రావు తెలిపారు. పట్టుబద్ధ గంజాయితో పాటు ఒక బొలెరో వాహనం ను సీజ్ చేసి ముగ్గిరిని కోర్టుకు తరలించామని ఆయన తెలిపారు.

### ఎమ్మెల్యే గంటాను

## ఆహ్వానించిన ఎంపీడీవో, ఎంఈఓ



**భీమునిపట్నం, జూన్ 19, మేజర్‌న్యూస్:** భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుని తన స్వగృహంలో పుష్పగుచ్చం ఇచ్చి భీమిలి మండల ప్రజా పరి షత్ నందు జరగబోవు సర్వసభ్య సమావేశానికి ఆహ్వానించిన ఎంపీడీవో డా . వి. జానకి, విస్తరణ అధికారి జి. అప్పలరాజు, ఎంఈఓ -2 జయప్రద. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం లో భీమునిప ట్నం మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు అందరూ పాల్గొన్నారు.

## మాడుగుల ఎమ్మెల్యే బండారు జన్మదిన వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న బిజెపి, టిడిపి, జనసేన, శ్రేణులు



**కె .కోటపాడు, జూన్ 19, మేజర్‌న్యూస్:** మండలంలోని వారాడ సంతపాలెం గ్రామంలో మాడుగుల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రొంగలి మహేష్ ఆధ్వర్యంలో జరిపిన ఈ వేడుకల్లో దేవరపల్లి ,కే కోటపాడు మండలాల తెలుగుదేశం, జనసేన బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే బండారు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ, తనను మాడుగుల నియోజకవర్గం ఒక తండ్రిలా ఆదరించిందని, మీ రుణాన్ని ఎప్పుడు మరువనని అన్నారు. ఏ సమస్య ఉన్న తన వద్దకు వెంటనే తెలియపరిస్తే పరిష్కరిస్తానని చెప్పారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, టిడిపి సీనియర్ నాయకులు పైల ప్రసాద్ రావు, పీవీ జి కుమార్ మాట్లాడారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాడుగుల నియోజకవర్గానికి మంచి సేవలు అందించాలని, కోరారు. అలాగే ప్రతి గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులతోపాటు కార్యకర్తలు పుష్పగు చ్ఛాలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు బండారు అప్పలనాయుడు, వి. సంతపాలెం మాజీ సర్పంచ్ వి ఎస్ నాయుడు, బొడ్డు అక్కు నాయుడు, చల్లా సత్యనారాయణమూర్తి, కన్నూరు సూర్యనారాయణ( కె ఎస్ ఎన్) కసిరెడ్డి అప్పలనాయుడు, జూ రెడ్డి రాము, భోజనం కి సూర్యనారాయణ, పైల గోపి, దాడి ఎరుక నాయుడు, పూడి నారాయణమూర్తి , దోకల నరసింహమూర్తి, ఆవు గడ్డ సోంబాబు, తదితరులు ఉన్నారు.

## చోడవరంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన



**చోడవరం, జూన్ 19, మేజర్‌న్యూస్:** చోడవరం పట్టణంలోని విధులలో స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. ప్రేమ సమాజం వీధి, చందక వీధి, పూర్ణ థియేటర్ రోడ్డు, శివాలయం వీధులలో పర్యటించి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ సమస్యలతో పాటు, శివాలయం వీధిలోని విద్యుత్ సమస్యను సంబంధిత అధికారులతో మాట్లాడి పరి ష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు గూనూరు మల్లు నాయుడు, పెద బాబు, వార్డ్ నెంబర్ టి శ్రీను, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు

## పల్లను కలిసిన మాజీ మంత్రి కిడారి



**పాడేరు, జూన్ 19, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన గాజువాక నియోజక వర్గ శాసన సభ్యులు పల్ల. శ్రీనివాసరావునువిశాఖ పట్నంలో మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## కేంద్ర, రాష్ట్ర అమాత్యులను కలసిన లోతుగెడ్డ



**కొత్తూరు, జూన్ 19, మేజర్‌న్యూస్:** కేంద్రం లో ఇటు రాష్ట్రంలోను మంత్రి పదవులు చేపట్టిన కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడులను జిల్లా కేంద్రంలో మంగళవారం పాతపట్నం నియోజకవర్గం దేశం నేత లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు విడివిడి గా కలసి అభినందించారు. వారిద్దరినీ లోతుగెడ్డ తన అనుచరులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం విజయానికి పాతపట్నం నియోజక వర్గం లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు కీలక పాత్ర పోషించారు.మంత్రులను కలసిన వారిలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గెడ్డవలస కామలా కరరావు, రిగేటి కన్నయ్య స్వామి తదితరులు ఉన్నారు.

## బాబాయ్ అబ్బాయ్‌లను కలసిన బీజేపీ నేతలు



**కొత్తూరు, జూన్ 19, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో యన్ డి ఎ కూటమి అనూహ్య విజయం సాధించిన నేపథ్యం లో కేంద్రంలో కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్రం లో ఆయన బాబాయ్ కింజరాపు అచ్చెన్నాయుడు మంత్రి పదవులు చేపట్టిన తర్వాత మొట్టమొదటి సారిగా శ్రీకాకుళం జిల్లా కు విచ్చేసిన సందర్భంగా జిల్లా బీజేపీ నేతలు వారిని కలసి అభినందనలు తెలియజేశారు.కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు ను కలసిన వారిలో పాతపట్నం నియోజకవర్గం బీజేపీ నేత సిరిపురం తెజేశ్వరరావు , జిల్లా బీజేపీ అధ్యక్షులు బిల్లింగి ఉమా మహేశ్వర రావు, ఉన్నారు.

## విత్తన శుద్ధితో అధిక పంట దిగుబడి




**బాడంగి, జూన్ 19, మేజర్‌న్యూస్:** మండలం లోని ముగడ గ్రామంలో బుధవారంప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వరి విత్తనాలు మండల వ్యవసాయ అధికారి కె శిరీష ఆధ్వర్యంలో గ్రామ వి ఏ ఏ ప్రసాద్ సమక్షంలో వరి విత్తనాలు బీజమృతం తో విత్తన శుద్ధి రైతులతో సామూహికంగా చేయించారు ఈ సందర్భంగా ఎంఏఓ శిరీష మాట్లాడుతూ వరి విత్తనాలు బీజామృతంతో విత్తన శుద్ధి చేయడం వలన పెరుగుదల హార్మోన్ల వలన విత్తనాలు బాగా మొలకెత్తుతాయని భూమి నుండి విత్తనం నుండి గాలి నుండి తెగుళ్లు రాకుండా నివారిస్తుందని తద్వారా వరి పంటకు బ్యాక్టీరియా, వైరస్, యాక్టినో మైసిటిస్ తెగుళ్లు రాకుండా తట్టుకునే సామర్థ్యం పెరుగుతుందని తద్వారా తక్కువ ఖర్చుతో అధిక పంట దిగుబడిని సంపాదించవచ్చు అని ఆమె రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎల్ టు సత్యనారాయణ ఐ సి ఆర్ పి లు కుమారి అన్నపూర్ణ, తెంటు రామలక్ష్మి , మహిళా రైతులు, గ్రామ పెద్దలు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన జగతా శ్రీనివాస్




**పాయకరావుపేట, జూన్ 19, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ 54వ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మరియు చోడవరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జగతా శ్రీనివాస్ ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పట్టణ అధ్యక్షుడు పోలవరపు అప్పలరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జగతా శ్రీనివాస్ కేక్ కట్ చేశారు.అనంతరం మాట్లాడుతూ త్వరలోనే కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని,తమ ప్రియతమ నేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుని కలిసిన జిల్లా యాదవ సంఘం నాయకులు



**విజయనగరం టౌన్, జూన్ 19, మేజర్‌న్యూస్:** బుధవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ ని విజయనగరం జిల్లా యాదవ సంఘం నాయకులు విశాఖపట్నంలో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శ్రీ పైడితల్లి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా యాదవ సంఘ నాయకులు ముద్దాడ మధు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ అధ్యక్షులుగా పల్లా శ్రీనివాస్ యాదవ్ ను నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేస్తూ రాష్ట్రంలో గల యాదవులందరూ మీ వెన్నంటే ఉంటూ మీకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ముద్దాడ చంద్రశేఖర్, గదుల వెంకట్రావు, ఈగల సత్యారావు, కొండ్రుశ్రీనివాసరావు, పడగల రామకృష్ణ, తురాల శ్రీనివాసరావు, వడ్డీ రవికుమార్, పడగల అంజి, కొయ్యను సంతోష్, ముగడ శ్రీనివాస రావు తదితర సంఘ నాయకులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

# 2049 నాటికి సికెల్ సెల్ ఎనీమియా నిర్మూలనే లక్ష్యం

### బాలికల అవగాహన సదస్సులో వైద్యాధికారిని ప్రమీల దేవి వెల్లడి

**పూసపాటిరేగ, జూన్ 19, మేజర్‌న్యూస్:** బాలికలు ఎదుగుదల కలిగే వయసులో ఆరోగ్యకరంగా ఉండాలంటే పూర్తిస్థాయిలో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిని నిర్మూలించడమే లక్ష్యమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని ప్రమీల దేవి అన్నారు. పూసపాటిరేగ పంచాయతీ శివారు గ్రామమైన గొల్లపేట కస్తూరిబా బాలికల పాఠశాలలో సికెల్ సెల్ ఎనీమియా వ్యాధి తీసుకోవలసిన జాగ్రత్తలపై పీహెచ్ వైద్యాధికారి రాజేష్ వర్మ ఆధ్వర్యంలో వైద్యాధికారిని ప్రమీల దేవి పాఠశాలలో చదువుతున్న 200 మంది బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని ప్రమీల దేవి మాట్లాడుతూ బాలికలు ఎదిగే వయసులో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి అనారోగ్యానికి ఎంతో ముప్పు కలుగుతుందన్నారు. ఎనీమియా వ్యాధి లక్షణాలు వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై బాలికలకు అవగాహన కల్పించారు.



ఈ ఎనీ మియా వ్యాధిని పూర్తిస్థాయిలో తగ్గించేందుకు భారత ప్రభుత్వ ఆరోగ్య మిషన్ 2049 నాటికి పూర్తి నివారణ చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ భారతి,వైద్య సిబ్బంది నానమ్మ, వేదమని, ఎస్వీ రమణ, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హెరిటేజ్ పాడి రైతుకు అవగాహన సదస్సు



**అచ్చుతాపురం, జూన్ 19, మేజర్‌న్యూస్:** హెరిటేజ్ డైరీ పాడి రైతులకు అవగాహన సదస్సు, డి.కన్నబుల్లి అనే రైతుకి ఆవు కొన్ని రోజుల కిందట మరణించినది 30000 హెరిటేజ్ డైరీ జోనల్ మేనేజర్ వి. దివాకర్ రావు పంపిణీ చేశారు ఉచిత పశు వైద్య శిబిరం ప్రారంభించారు మునగపాక మండలం చెర్లోపాలెం గ్రామం హెరిటేజ్ పాడి రైతులకు హెరిటేజ్ డైరీ జోనల్ మేనేజర్ వి. దివాకర్ రావు ఆ గ్రామంలో డి .కన్నబుల్లి పాడి రైతు కొన్ని రోజులు కిందట ఆవు మరణించినది 30 వేల రూపాయలు పంపిణీ చేశారు వేటినేరీ క్యాంపు ప్రారంభించారు రైతులు అందరితో మాట్లాడి ఈ హెరిటేజ్ డైరీ లో పాలు పోసిన అందరికీ రైతుకి ఉచితంగా మందులు అందజేశారుహెరిటేజ్ డైరీ పాడి రైతులు పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ 50 రూపాయలకు అందించబడును తెలిపారు అంతేకాకుండా హెరిటేజ్ డైరీ రీజనల్ మేనేజర్ పి. తులసి నాయుడు పాడి రైతులకు అండగా ఉంటుందని తెలిపారు హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న ప్రతి గ్రామములో పశువులకు కృత్రిమ గర్భధారణ అందరికీ అందుబాటులో ఉంటావని తెలిపారు అంతేకాకుండా ఈరోజు ఆ గ్రామంలో లో పాడి పశువులకు 42 పాడిపశువులకు డి వార్మింగ్ చేయబడును పాడి రైతు అందరితో మాట్లాడి పాడి రైతులు కష్టాలను తెలుసుకున్నారు హెరిటేజ్ డైరీ మేనేజర్ కూండ్రపు శేష జిల్లాలో అన్ని డైరీలు కంటే ఎక్కువ రేటు చెల్లిస్తుందని అదేవిధంగా హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతు యాక్సిడెంట్ లో చనిపోతే రెండు లక్షలు సహజ మరణానికి 50,000 రూపాయలు హెరిటేజ్ డైరీ కుటుంబం నామినికి అందజేస్తుందని వేటినేరీ డాక్టర్ ప్రవీణ్ కుమార్ వేటినేరీ అసిస్టెంట్ రాము ఈ కార్యక్రమంలో కె. నూకరాజు కె. చిలికినాయుడు ఎ. కళ్యాణం ఎ.కేశవరావు డి .చిలుకు కె.బాబురావు మొదలైన పాడి రైతులు పాల్గొన్నారు.

# కనీస వేతనం గిట్టుబాటు అయ్యేలా చర్యలు చేపట్టాలి

### -ఉపాధిపనుల్లో నిర్దేశించిన లక్ష్యంను అధిగమించాలి

### -ఇన్చార్జి ఎంపీడీవో నాలి అర్జున రావు వెల్లడి

**గరుగుబిల్లి, జూన్ 19, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతన దారులకు ప్రభుత్వం నిర్దేశిం చిన వేతనం గిట్టుబాటు అయ్యేలా సాంకేతిక సహాయ కులు ముందస్తు కొలతలు ఇచ్చి వేతనదారులతో పనులు చేయించాల్సి ఉందని ఇన్చార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాలి అర్జునరావు అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యా లయంలో బుధవారం ఉపాధి హామీ పథకం సాంకేతిక సహాయకులు, మరియు క్షేత్రసహాయకులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఇన్చార్జ్ ఎంపీడీవో అర్జునరావు మాట్లాడారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పను ల్లో అధిక సంఖ్యలో వేతనదారులు పాల్గొనేలా మండల ఉపాధి హామీ పథకం అధికారులతో పాటు క్షేత్ర సహాయకులు తగు చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. నిర్దేశించిన లక్ష్యమును అధిగ మించేందుకు చర్యలు చేపట్టాల్సి ఉందని క్షేత్ర సహాయకులకు దిశ నిర్దేశం చేశారు. మండల ఉపాధి హామీ పథకం ఏపీఓ మండల గౌరీనాథ్ మాట్లాడుతూ మండలం నుండి రోజుకు కనీసం ఏడు వేలు నుంచి ఏడువేల ఎనిమిది మంది వరకు వేతన దారులు ఉపాధిహామీ పథకం పనుల్లో వేతన దారులు పాల్గొనేలా క్షేత్రసహాయకులు చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. పనుల్లో పాల్గొన్న వేతన దారుల హాజరును ఎన్ ఎం ఎస్ యాప్ ద్వారా ఎప్పటి కప్పుడు పంపిం చాల్సిఉంద న్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం గరిష్ట వేతనం 300 రూపాయలు మేర పెంచిన నేపథ్యంలో ఆమేరకు వేతనం వచ్చేలా చర్యలు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. ఈసమావేశంలో సాంకేతిక సహాయకులు కొట్నాన నిర్మల, మర్రాపు భూలక్ష్మి, చింతల రుద్ర కోటేశ్వరరావు, మరిశర్ల హరికృష్ణ, ఎం ఉమామహేశ్వరి, క్షేత్ర సహా యకులు నల్ల సూర్యనారాయణ, నగిరెడ్డి ఆదినారాయణ, అల్లు అశోక్ కుమార్, గాడి వెంకటనాయు డు, శివ్వాల సత్యన్నా రాయణ, బలగ మల్లేశ్వరరావు, మర్రాపు శంకరరావు, యేగిరెడ్డి పోలినాయుడు, అధికారి రాంప్రసాద్, బూరి దాలి నాయుడు , తెర్లి చిన్నమ్మలు, మామిడి రాధ, తదితరులు పాల్గొన్నారు.

# నవధాన్యాలు సాగుతో అధిక దిగుబడులు

### -ప్రకృతి వ్యవసాయం మెంటర్ అప్పలనాయుడు వెల్లడి

### -అధిక సంఖ్యలో రైతులు ప్రకృతి వ్యవసాయం సాగు చేసేలా చర్యలు

**గరుగుబిల్లి, జూన్ 19, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తోటపల్లి రైతు భరోసా కేంద్రం పరిధిలోగల నందివానివలస గ్రామంలో నవధాన్యాలు సాగుతో అధిక దిగుబడులు సాధించేలా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు తగు సూచనలు సలహాలు అందజేస్తున్నారు. నవధాన్యాలు సాగు చేయడం వలన ఉపయోగాలు తెలియ జేయడంతో పాటు వరి పంటలో కలుపు రాకుండా చేస్తుందని ప్రకృతి వ్యవసాయం మెంటర్ మరడాన అప్పలనాయుడు తెలిపారు. భూమిలో సేంద్రీయ కార్బనం పెరుగుతుందని ఈనవధాన్యాలు వలన పశువుల మేతకు ఉపయోగ పడడంతోపాటు రైతులకు కొంత ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. అదే విధముగా భూమి సారవంతం కావడంతో పాటు గుల్ల బారి ఉంటుంద న్నారు. ఈనవ ధాన్యాలలో మొక్కకు కావలసిన పోషకాలు నత్రజని, భాస్వరం, పొటాష్, పుష్కలంగా అందు తుందని అప్పలనాయుడు తెలిపారు. నవధాన్యాలు కట్టెజనుం, జీలుగు ,పిల్లిపెసర, పెసలు, మి నువులు, ఉలవలు, అలసం దలు , బొబ్బర్లు, రాగులు, బీర, అనప, బెండ, చిక్కుడు, ముల్లంగి, తోటకూర, గోంగూర, మెంతికూర , ఆవాలు మెంతులు, తదితర వాటిని భూమిలో




వేయడం వలన మొక్కకు కావలసిన పోషకాలు లభిస్తాయని అప్పలనాయుడు రైతులకు వివరించారు.

## రోగుల ప్రాణాలతో చెలగాటం వద్దు

### -పారిశుద్ధ్యం మెరుగుపరచాలి -నాణ్యమైన ఆహారం, వైద్యం అందాలి -ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



**పార్వతీపురం రూరల్, జూన్ 19, మేజర్‌న్యూస్:** వైద్యం కోసం సుదూర ప్రాంతాల నుంచి వస్తున్నా రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుకోవద్దని ఆసుపత్రిని అత్యంత పరిశుభ్రంగా ,సుందరంగా ఉంచాలని లేనియెడల చర్యలు తప్పవని స్థానిక ఎమ్మెల్యే విజయ్ చంద్ర తనదైన శైలిలో వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆకస్మికంగా ఆయన ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. అప్పటికే ఆసుపత్రిలోని మరుగుదొడ్లు దుర్వాసన వెదజల్లుతుం డడం ఏ వైద్యులు విధుల్లో ఉన్నారో అన్న డ్యూటీ రిజిస్టర్ సక్రమంగా లేకపోవడం సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండడం చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. వీధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండడమ్మా లేక సర్కార్ దవాఖానా అంటే చిన్న చూపు అని ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ పై విజయ్ చంద్ర మండిపడ్డారు .డ్యూటీ రిజిస్టర్ను ఎందుకు సక్రమంగా నమోదు చేయడం లేదని ,అలాగే పారిశుధ్యం ఎంత అధ్వానంగా ఉన్నా ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. విధుల నిర్వహించడానికి ఇబ్బందిగా ఉంటే ఎవరి దారి వారు వెతుక్కోవచ్చని అంతేతప్ప నిర్లక్ష్యంగా ఉంటూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావద్దని హితవ్ పలికారు. అనంతరం రోగులకు ఇస్తున్న భోజనంలోని నాణ్యతను పరిశీలించి ఎమ్మెల్యే మండిపడ్డారు. ఈ భోజనం తింటే రోగులు మరింత రోగాల బారిన పడే అవకాశం ఉందని తక్షణమే ఈ కాంట్రాక్టర్ను రద్దు చేయాలని మౌఖికంగా ఆదేశాలు ఇచ్చారు. ఆసుపత్రి సందర్భంగా భాగంగా ఆయన అన్ని వార్డుల్లో పర్యటించి రోగులతో మమేకమయ్యారు. ప్రభుత్వపరంగా అందుతున్న సేవలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా చిన్నపిల్లల వార్డుతో పాటు డయాలసిస్ వార్డు, ప్రసూతి వార్డు ప్రతిచోట ఆయా వార్డులను నేరుగా సందర్శించి రోగుల కు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. పరిస్థితి మారకపోతే ఎవరిని ఉపేక్షించేది లేదని పరోక్షంగా హెచ్చరించారు.

### ఎంఎల్ఏ జగదీశ్వరిని సన్మానించిన

## ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది



**గరుగుబిల్లి, జూన్ 19, మేజర్‌న్యూస్:** కురుపాం నియోజకవర్గం శాసనసభ్యు లు తోయక జగదీశ్వరిని మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాలి అర్జునరావు, కార్యాలయ సిబ్బంది రవిరాంప్రసాద్, ఎన్ కులశేఖర్, గులిపల్లి ప్రవీణ్ కుమార్, గుంట్రెడ్డి కృష్ణప్రసాద్, అలజంగి శ్రీకాంత్, రామిశెట్టి నిర్మల, తదితరులు ఎమ్మెల్యే జగదీశ్వరిని మర్యాద పూర్వకంగా కలిశారు. అదే విధంగా ఎమ్మెల్యే జగదీశ్వరికి పుష్పగుచ్చా లు అందజేసిన అనంతరం ఇంచార్జి అర్జునరావుతో పాటు కార్యాలయ శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

## 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణకు ఏర్పాట్లు

### స్వీయ, సమాజం కోసం యోగ అనే అంశంతో ఈ ఏడాది కార్యక్రమాలు

**విజయనగరం బ్యూరో, జూన్ 19, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జూన్ 21వ తేదీన ఆయుష్ మంత్రిత్వశాఖ, విద్యాశాఖ, యువజన సర్వీసుల శాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా జిల్లాలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు సెట్విజ్ సి.ఇ.ఓ. బి.రామగోపాల్, ఆయుష్ మంత్రిత్వశాఖ అధికారులు డా.జె.ధనుంజయరావు, డా.బి.వరప్రసాద్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశాల మేరకు నగరంలోని రాజీవ్ ఇండోర్ స్టేడియంలో శుక్రవారం ఉదయం 7 గంటలకు అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నామని వెల్లడించారు. యీ ఏడాది 10వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని స్వీయ మరియు సమాజం కోసం యోగ అనే అంశంపై నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు. యీ సందర్భంగా సూర్య నమస్కారాలు వేయిస్తూ యోగపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పలు ప్రైవేటు వ్యాపార, వాణిజ్య సంస్థల సహకారంతో 310 యోగాసనాలతో కూడిన బ్యానర్లను రూపొందించి ఆయా పాఠశాలల్లో యోగా దినోత్సవం నిర్వహిస్తామన్నారు. పాఠశాలల్లో ఉదయం 9 గంటలకు ప్రార్ధన సమయంలో యోగాసనాలు వేయించనున్నట్టు తెలిపారు. నగర ప్రజలంతా రాజీవ్ ఇండోర్ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో పాల్గొని యోగపై అవగాహన ఏర్పరచుకోవాలన్నారు.

### జగనన్న విదేశీ విద్య పేరు మార్పుపై

# దళిత సంఘాలు హర్షం

### ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన దళిత సంఘాలు



**కొత్తూరు, జూన్ 19, మేజర్‌న్యూస్:** విదేశాలలో విద్య అభ్యశించాడానికి ప్రభుత్వం యస్ సి లకు ఇస్తున్న జగనన్న విదేశీ విద్యాదీవెన పేరును అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనగా పేరు మార్పు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం పట్ల అంబేద్కర్ ఇండియా మిషన్ జిల్లా ఉపాధ్యక్షులు చుక్కా రాంబాబు హర్షం ప్రకటించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ పేరు తో ఉన్న విదేశీ విద్యా దీవెన పేరును గత ముఖ్యమంత్ర పేరు మార్చారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాం లో, ఆ పథకం పేరు మార్చాలని పలుసార్లు కలసి విజ్ఞప్తి చేసిన ఫలితం లేదని ఆయన అన్నారు. కోసం ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడుని కలసి విజ్ఞప్తి చేయగా ఆయన స్పందించి ప్రభుత్వం వచ్చిన వెంటనే పేరు మారుస్తానని హామీ ఇచ్చిన వెంటనే ప్రభుత్వం అంబేద్కర్ విదేశీ విద్యగా మార్పు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని అన్నారు. ప్రభుత్వ నిర్ణయం పై దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయని రాంబాబు అన్నారు.

## యువత రక్తదానానికి ముందుకు రావాలి

### ఎం డిబీ పద్మ

**రేగిడి, జూన్ 19, మేజర్‌న్యూస్:** జిల్లాలో రక్త నిల్వలు నిండుకున్నాయని, యువత రక్తదానానికి ముందుకు రావాలని శ్రీ విజయ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ దూబ పద్మ, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, మామిడి ఆనందరావు యూపీ రాజు, గర్భాన సత్తిబాబు అన్నారు. ఈ మేరకు బుధవారం శ్రీ విజయ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, విజయశ్రీ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో ఉంగరాడమెట్ట జూట్ మిల్లు ఆవరణలో మెగా రక్తదానం శిబిరం నిర్వహించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తదానం తో మరొకరికి ప్రాణాలు కాపాడవచ్చు అన్నారు.. ఇప్పటికే జిల్లాలలో రక్త నిల్వలు లేక ఎంతోమంది అభాగ్యులు ప్రాణాలు వదిలారన్నారు.. యువత ఎక్కువమంది రక్తదానం చేయాలని కోరారు. జనసేన అధ్యక్షుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పదవి బాధ్యతలు చేపట్టినందుకు రక్తదానం చేస్తున్నట్లు వెల్లడించారు.. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.. పేదవాడే ప్రామాణికంగా తీసుకొని సంక్షేమ, అభివృద్ధి పథకాల అందించాలన్నారు.. ఈ రక్త దాన శిబిరంలో పెద్ద సంఖ్యలో యువత పాల్గొని రక్తదానం చేశారు.. రక్త దాతలకు షీల్డ్, ప్రశంసా పత్రం అందజేశారు.. ఈ కార్యక్రమంలో శివకుమార్, రెడ్డి బాలకృష్ణ, గొర్లె గోవిందరావు, ఆటో జానీ, విజయశ్రీ బ్లడ్ బ్యాంక్, దర్మా రావు ఉన్నారు.

## రాంబిల్లిలో హిందూ సామ్రాజ్య దినోత్సవం



**అచ్చుతాపురం, జూన్ 19, మేజర్‌న్యూస్:** రాంబిల్లి మండలయ దట్టమైన మబ్బుల నుండి సూర్యుడు బయటపడినట్టుగా, కలిగియున్న స్వాభిమానం, స్వదేశీ నిష్ఠ, ఒక్కసారిగా బయటపడింది.ధర్మాన్ని రక్షించడానికి భగవంతుడు తన ను తాను సృష్టించుకున్నట్లుగా హిందుత్వ చైతన్య స్ఫూర్తిగా శివాజీ మహారాజ్ ఆవిర్భావం జరిగిందని మండల సంయోజకులు సూరాడ నూకరాజు మరియు చింతకాయల గగన్ కుమార్ అన్నారు. ' సమరసత సేవా ఫౌండేషన్ ' ఆధ్వర్యంలో హిందూ సామ్రాజ్య దినోత్సవం వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ" హిందూ సామ్రాజ్య దినోత్సవం" చత్రపతి శివాజీ పట్టాభిషేక వార్షికోత్సవం జరిగిన సందర్భంగా జరుపుకుంటాం. హిందూ ధర్మాన్ని, హిందూ సంస్కృతిని,హిందూ సమాజాన్ని సంరక్షించిన వారిలో అగ్రగణ్యుడిగా పేరుగాంచిన వీరుడు.రాయఘడ్ కోటలో వేద పఠణాల మధ్య శివాజీని క్షత్రియ రాజులందరికీ అధిపతిగా కీర్తిస్తూ "చత్రపతి" అని బిరుదును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమములో యలమంచిలి ఖండ ధర్మప్రచారకులు కొల్లి అప్పారావు,సర్పంచ్ కారే రామారావు, కో ఆప్షన్ చింతకాయల పెంటయ్య, కారే రాముడు,కౌరీ పవన్, ఎరుపల్లి లావణ్య, గరికిన గోవిందమ్మ, గరికిన బంగారం, చెల్లూరి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### మహిళలకు చీరలు పంపిణీ




**చోడవరం, జూన్ 19, మేజర్‌న్యూస్:** చోడవరం పట్టణ శివారు మారుతి నగర్ ఆంజనేయస్వామి గుడి సమీపంలో రాహుల్ గాంధీ 55 వ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ చోడవరం నియోజకవర్గ ఇన్చార్జ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు కేక్ కటింగ్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం పేద మహిళలకు సుమారు 100 మందికి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నూకరాజు, అప్పారావు, తవ్వ వీర్రాజు, మహిళలు పాల్గొన్నారు.

## అయ్యన్నకు అభినందనలు తెలిపిన దాడి



**నర్సీపట్నం అర్బన్, జూన్ 19, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం శాసనసభ్యులుగా ఎన్నికైన చింతకాయల అయ్యన్నపాత్రుడును అభినందించడానికి మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ నాయకులు దాడి వీరభద్రరావు నర్సీపట్నం అయ్యన్నపాత్రుడు ఇంటి వద్ద మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. త్వరలో స్పీకర్ పదవి చేపడుతున్న సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అయ్యన్నపాత్రుడను ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పలు రాజకీయ విషయాలు చర్చించినట్లు తెలిసింది.

## ఈఈఎస్ఎల్ ఏపీఈపీడీసీఎల్ ఒప్పందం

**విశాఖపట్నం, జూన్ 19, మేజర్‌న్యూస్:** విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ప్రభుత్వ రంగ సంస్థల జాయింట్ వెంచర్ అయిన ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్ ) ఆంధ్రప్రదేశ్ ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఏపీఈపీడీసీఎల్)తో ఒప్పందం కుదుర్చుకుంది. శక్తి సామర్థ్యాన్ని స్వీకరించడం మరియువిద్యుత్ పంపిణీ రంగంలో శక్తి పొదుపును ప్రారంభించండి. ఈ ఒప్పందం వినియోగదారులకు తగ్గిన శక్తి బిల్లులు, అత్యాధునిక సాంకేతికతలకు ప్రాప్యత మరియు మెరుగైన కస్టమర్ సేవతో సహా గొప్ప ప్రయోజనాలను అందిస్తుంది. ఎనర్జీ ఎఫిషియెంట్ అప్లయన్స్ ప్రోగ్రామ్' కింద, భాగస్వామ్యం ఏపీఈపీడీసీఎల్ యొక్క నివాస మరియు సంస్థాగత వినియోగదారులకు సమగ్ర ఇంధన సామర్థ్య పరిష్కారాన్ని అందిస్తుంది. డిస్కామ్ పోర్టల్ వెబ్ పోర్టల్, టెక్స్ట్ మెసేజ్‌లు మరియు వాట్సాప్ ద్వారా ఎనర్జీ ఎఫిషియెన్సీ సొల్యూషన్స్ ప్రోగ్రామ్ గురించి వినియోగదారుల అవగాహనను పెంచుతుంది. వినియోగదారులు ఎస్ఎంఎస్, వాట్సాప్ నెలవారీ బిల్లుల ద్వారా వారికి పంపిన అనుబంధ లింక్‌ను ఉపయోగించి ఈఈఎస్ఎల్ మార్ట్ పోర్టల్‌ను సందర్శించవచ్చు. ఈఈఎస్ఎల్ మార్ట్‌లో శక్తి సామర్థ్య ఉపకరణాలను అన్వేషించడానికి వారు డిస్కామ్ పోర్టల్‌ను కూడా సందర్శించవచ్చు. ఏపీఈపీ డీసీఎల్ పోర్టల్‌లో, వినియోగదారులు అనుబంధ లింక్‌లు క్యూ ఆర్ కోడ్‌లతో అనుబంధించబడిన ఉపకరణాల-నిర్దిష్ట బ్యానర్‌లను కనుగొంటారు,

## ఘనంగా ఎమ్మెల్యే బండారు జన్మదిన వేడుకలు



**దేవరాపల్లి, జూన్ 19, మేజర్‌న్యూస్:** మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. మండలంలోని వేచలం గ్రామంలో ఎంపీటీసీ రెడ్డి శ్రీలక్ష్మి బలరాం ఆధ్వర్యంలో బండారు పుట్టినరోజు సందర్భంగా కేకు ను గ్రామ శాఖ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ కట్ చేసి బండారుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు గ్రామంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బండారును కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ ఎంపీపీ కీలపర్తి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, శరఖాన సూర్యనారాయణ, మండల నాయకులు పోతల పాత్రు నాయుడు, గొర్లి దేవుళ్ళు, చల్ల నానాజీ, పెద్దాడ వెంకటరమణ, మొల్లి కృష్ణ మూర్తి, బంధం అప్పలరాజు, గుల్లిపల్లి మురళి, సబ్బవరపు మాలిబాబు, గుల్లిపల్లి అర్జున్, సబ్బవరపు శివ శంకర్ తదితర నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## తెనుగుపూడిలో రైతులకు విత్తనాలు పంపిణీ



**దేవరాపల్లి, జూన్ 19, మేజర్‌న్యూస్:** మండలంలోని తెనుగుపూడి రైతు భరోసా కేంద్రంలో బుధవారం రైతులకు తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కె. సామాల నాయుడు ఆధ్వర్యంలో రైతులకు వరి విత్తనాలు ప్రభుత్వ రాయితీపై అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే తెలుగుదేశం ప్రభుత్వంలో రైతుకు మేలు జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతి అని, రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పెంటకోట అప్పల నాయుడు, గ్రామ శాఖ అధ్యక్షులు కాటిపాం అర్జునరావు, ఎం. రామ్ చరణ్, ఎం. సంతోష్, ముత్యాల, రైతు భరోసా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ బాధ్యతలు నెరవేరాస్తాం



**సారవకోట, జూన్ 19, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలం లో జనసేన పార్టీ అధినాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పంచాయతీరాజ్ శాఖ మంత్రి మరియు గ్రామీణ అభివృద్ధి -నీటి సరఫరా శాఖ మంత్రి ,పర్యావరణ మరియు అటవీ శాఖ మంత్రి మరియు సైన్స్ టెక్నాలజీ మంత్రి పర్యావరణ అటవీశాఖలో భాగంగా పర్యావరణనాన్ని కాపాడే విధంగా పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా అధ్యక్షులు వారి స్ఫూర్తితో బచ్చల పృథ్వి ఆధ్వర్యంలో సారవకోట పోలీస్ స్టేషన్ ఎస్ఐ అప్పారావు చేతుల మీదుగా మరియు ఆస్పత్రి డాక్టర్మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు హై స్కూల్ హెచ్ఎం మరియు ఎలిమెంటరీ స్కూల్ హెచ్ఎం ఒక పది మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు రిటైర్డ్ ఏఎస్ఐ చలపతిరావు, శ్రీను శంకర్ , శేఖర్ వెంకన్న చిన్న సతీష్ భాష రాజు, ప్రకాష్, సింహాచలం మిగతా జనసేన సైనికులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

### ఎంపీడీవో అప్పలనాయుడు



**ఆనందపురం, జూన్ 19, మేజర్‌న్యూస్:** బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీడీవో అప్పలనాయుడు పేర్కొన్నారు నేను బడికి పోతా కార్యక్రమం నేలతేరు కేజీబీవీ పాఠశాలలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 6నుండి 14 సంవత్సరాల లోపు బాల బాలికలు ప్రతి ఒక్కరు కూడా చదువుకోవాలడా నికి అంగన్వాడీ టీచర్లు, అందరూ భాగస్వామ్యంగా కలసి బాల బాలికలను జూలై 12వ తేదీ లోపు పాఠశాలలో చేర్పించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎంఈఓ గంగరాజు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పేదరికం కారణంగా చదువుకు దూరం అవుతున్న బాలబాలికలను ప్రభుత్వ హాస్టల్లలో చేర్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో హేమంత్ కుమార్,ఎంఈఓ గంగరాజు, ఎండిఓ అప్పలనాయుడు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాసరావు, అంగన్వాడి టీచర్లు, సి ఆర్ పి లు ,పియిటిలు పాల్గొన్నారు.

# 'బ్యాక్ టు క్యాంపస్' ఎడిషన్‌ను ప్రకటించిన ఫ్లిప్‌కార్ట్

**విశాఖపట్నం, జూన్ 19, మేజర్‌న్యూస్:** కొత్త విద్యా సంవత్సరానికి విద్యార్థులు సన్నద్ధమవుతున్న తరుణంలో, భారతదేశంలోని స్వదేశీ ఇ-కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, మే 2024 ఎడిషన్‌ను విజయవంతంగా ముగించిన తర్వాత తన వార్షిక 'బ్యాక్ టు క్యాంపస్' ప్రోగ్రామ్ జూన్ 2024 ఎడిషన్‌ను ప్రకటించింది. జూన్ 21 - జూన్ 27 మధ్య నిర్వహించనున్న ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థి అవసరాలను తీర్చటానికి ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్‌లు, గేమింగ్ కన్సోల్‌లు, మానిటర్లు, స్మార్ట్‌వాచ్‌లు, నిజమైన వైర్‌లెస్ ఇయర్‌ఫోన్‌లు, ప్రింటర్లు, ల్యాప్‌టాప్ ఉపకరణాలు మరియు మరిన్నింటితో సహా పలు బ్రాండ్‌లలో విస్తృతమైన ఉత్పత్తులను అందిస్తుంది. అనేక రకాల పరికరాలతో, ఈ ప్రోగ్రామ్ లో విదార్థులే ప్రాథమిక కొనుగోలుదారులైనందున, ఆర్థిక స్థోమత మరియు ప్రయోజన అనుభవానికి కూడా ప్రాధాన్యత ఇస్తుంది. ఈ విషయంలో, వినియోగదారులకు అప్‌గ్రేడ్ ప్రక్రియను సులభతరం చేయడానికి సూపర్‌కాయిన్స్, నో-కాస్ట్ ఈఎంఐ మరియు పాత ల్యాప్‌టాప్‌ల కోసం ఆకర్షణీయమైన ఎక్స్ఛేంజ్ డీల్‌లతో సహా ఫ్లిప్‌కార్ట్‌లో వివిధ అవకాశాలను పొందవచ్చు. ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్‌లపై రూ. 6000 వరకు అదనపు విద్యార్థి ఆఫర్‌లు కూడా ఉంటాయి, అలాగే విస్తృత శ్రేణి క్రెడిట్ కార్డ్‌లపై 12 నెలల వరకు నో-కాస్ట్ ఈఎంఐ ఆఫర్‌లు కూడా ఉంటాయి. విభిన్న చెల్లింపు ప్రాధాన్యతల అవసరాలకు అనుగుణంగా ఫ్లిప్‌కార్ట్ క్యాష్ ఆన్ డెలివరీ, యుపిఐ మరియు సౌకర్యవంతమైన లావాదేవీల కోసం క్రెడిట్ / డెబిట్ కార్డ్‌ల వంటి బహుళ అవకాశాలను సైతం అందిస్తుంది. యువ వినియోగదారులు ఇప్పుడు తమ జీవనశైలి మరియు బడ్జెట్‌కు సరిపోయే అధునాతన సాంకేతికత మరియు అధిక పనితీరుతో మహోన్నత ఫీచర్స్ , ప్రీమియం ఉత్పత్తులను ఇష్టపడుతున్నారు. ల్యాప్‌టాప్ విభాగంలో, విద్యార్థులు సరికొత్త తరం ప్రాసెసర్‌లు మరియు విస్తారమైన ర్యామ్ తో కూడిన పరికరాలను కోరుకుంటున్నారు. కీలక స్పెసిఫికేషన్లతో కూడిన ల్యాప్‌టాప్‌ల యొక్క సమగ్ర ఎంపిక రూ. 9,990.ప్రారంభ ధర పరిధిలో అందుబాటులో ఉంటుంది. ఈ బ్రాండ్లలో హెచ్ పి , అసూస్ , ఏసర్ మరియు ఇతర బ్రాండ్ లు వున్నాయి. అంతేకాకుండా, శక్తివంతమైన ప్రాసెసర్లు మరియు గ్రాఫిక్స్ కార్డ్‌లతో కూడిన ల్యాప్‌టాప్‌లు రూ. 45,990 ప్రారంభ ధర తో అందుబాటులో ఉంటాయి.

# క్రికెట్ సబ్ సెంటర్ కోచ్‌గా కె. శ్రీనివాస్

- వైఎంసిఏ ఆధ్వర్యంలో క్రీడాకారుల ఆనందోత్సాహము
- క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం
: వై ఎం సి ఏ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు



**నరసన్నపేట జూన్ 19 మేజర్‌న్యూస్:** నరసన్నపేట క్రికెట్ సబ్ సెంటర్ కోచ్ గా కె. శ్రీనివాస్ నియమింపబడడం శుభ పరిణామం అని, క్రికెట్ క్రీడాకారులకు గొప్ప వరమని వైఎంసిఏ సెక్రెటరీ గొద్దు చిట్టిబాబు అన్నారు. నరసన్నపేట కేంద్రంగా ఎంతో మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించడం జరిగిందని దానికి ప్రధాన కారణం నరసన్నపేట క్రికెట్ సబ్ సెంటర్అని, ఔత్సాహిక క్రీడాకారులు ఈ సబ్ సెంటర్ ద్వారా క్రికెట్ క్రీడలో ఉండే మెలకువలు నేర్పించేందుకు, శిక్షణను ఇచ్చే కార్యక్రమాన్ని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒక కోచ్ ను నియమించబడి నిర్వహిస్తున్న సబ్ సెంటర్ కొన్ని అనివార్య కారణాలవల్ల ఇక్కడ పనిచేస్తున్న కోచ్ ను గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా టెక్కలి సబ్ సెంటర్ కు తరలించడం వల్ల అనేక మంది క్రీడాకారులు నిరుత్సాహానికి గురికాబడ్డారని, ప్రస్తుత ప్రభుత్వం యధావిధిగా నరసన్నపేట క్రికెట్ సబ్ సెంటర్ ఏ సి ఏ కోచ్ గా కె. శ్రీనివాస్ నియమించబడడంతో క్రికెట్ క్రీడాకారులకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని, క్రికెట్ క్రీడాకారులకు శిక్షణ ఇచ్చే కార్యక్రమం నిరాటంకముగా ఇకనుండి ఉదయం, సాయంత్రం సమయాలలో కొనసాగుతుందని క్రీడ అభిమానులు ఈ కోచింగ్ వినియోగించుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని చిట్టిబాబు ఆకాంక్షించారు. నరసన్నపేట క్రికెట్ సబ్ సెంటర్ నుండి ఐపీఎల్ టార్గెట్ గా క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు కృత నిశ్చయముతో ఉన్నామని వాటికి అవసరమైన బౌలింగ్ మిషన్ కూడా అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, నరసన్నపేట పరిసర ప్రాంతాల్లోని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రికెట్ క్రీడలో ప్రావీణ్యత సంపాదించాలని వై ఎం సి ఏ తరఫున క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందిస్తామని వై ఎం సీ ఏ సెక్రటరీ చిట్టిబాబు అన్నారు. గత ప్రభుత్వ కాలంలో నిర్లక్ష్యాన్ని గురికాబడిన క్రీడలను అభివృద్ధి పరిచేందుకు కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, కింజరాపు అచ్చం నాయుడు , స్థానిక శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి సహకారంతో నరసన్నపేట పట్టణంలో ఇండోర్ స్టేడియం అభివృద్ధి పరిచేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని, నరసన్నపేట బి గ్రౌండ్ అభివృద్ధి చేసి షేటిల్ బ్యాడ్మింటన్ కోర్ట్ ను ఏర్పాటు చేసేందుకు, మహాశివరాత్రి సందర్భంగా వై పి ఎల్ నిర్వహించేందుకు కూడా సన్నాహం చేస్తున్నామని చిట్టిబాబు తెలియజేశారు. శ్రీనివాస్ కోచ్ గా నియమింపబడిన సందర్భంగా క్రికెట్ క్రీడాకారులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎంసీఏ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి, బాణాసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేసిన క్రీడాకారులు, ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి జిల్లాస్థాయి క్రికెట్ క్రీడాకారులు, క్రికెట్ అభిమానులు పెద్దలు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇండోర్ స్టేడియంల నిర్వహణలో అవినీతిమయం

### డి ఎస్ డి ఓ అధికారుల వైఖరిపై సత్వరమే దర్యాప్తు చేపట్టాలి

### - రాష్ట్ర బీజేపీ పొలిటికల్ ఫీడ్ బ్యాక్ మెంబర్ డా. హనుమంతు ఉదయ్ భాస్కర్



**కోటబొమ్మాలి, జూన్ 19, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఇండోర్ స్టేడియంల నిర్వహణ లో అస్తవ్యస్తం, అవినీతిమయంగా మారిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ పొలిటికల్ ఫీడ్ బ్యాక్ మెంబర్ డా. హనుమంతు ఉదయ్ భాస్కర్ అన్నారు. మంగళవారం నూతనంగా మంత్రి పదవి చేపట్టిన అచ్చన్నకి, ఎమ్మెల్యే గోండు శంకర్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా ఉద్యోగస్తుల సమీక్ష సమావేశంలో చేసిన ఫిర్యాదు అక్షర సత్యం, ఆలోచించదగ్గ అంశం అని, అలాగే అందరికీ ఆరోగ్యం బాగుండటం ముఖ్యమే ఆన్నారు. అంతేకాకుండా నిధుల దుర్వినియోగం, చేతకాని నిర్వాహణ విధానాలు, ఎవరైనా అభివృద్ధి నిమిత్తం సహకారం అందిస్తే నువ్వెవడివి సహకారం చెయ్యటానికి అని నిలదీస్తున్నారు. అమ్మ పెట్టక అడుక్కు తిననివ్వక స్టేడియంలు అధోగతి పాలు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదాహరణగా టెక్కలి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో అప్పటి రాష్ట్ర కార్మికశాఖ మంత్రి హయాంలో నిర్మాణం పూర్తి అయ్యింది. 2021 డిసెంబర్ లో స్థానికులు సహకారంతో ప్రారంభమయ్యింది. క్రీడాకారుల నిర్వహణలో ముందుకు సాగుతున్న ఇండోర్ స్టేడియంను మోకాలడ్డు పెట్టిన డి ఎస్ డి ఓ మరియు సహ ఉద్యోగుల చేతివాటం గట్టిగా చూపించి క్రీడాకారుల నుంచి నెలసరి వసూళ్ళు చేస్తూ, కనీస వసతులు కూడా చేపట్టకుండా, ఇటీవల లక్షల రూపాయల నిధులు గుత్తేదారు పేరిట తప్పుదారి పట్టించిన వైనత గుట్టు చప్పుడు కాకుండా కానిచ్చిన విషయం వైసిపి అవినీతి పరిపాలనకు గొడ్డలిపెట్టు అని అన్నారు. ఆవు పొలంలో మేస్తే, దూడ గట్టున మేస్తుందా అనే చందాన డి ఎస్ డి ఓ అధికారుల వైఖరి పై సత్వరమే దర్యాప్తు చేపట్టాలేని ఉదయ్ భాస్కర్ అన్నారు. టెక్కలికి వాకర్ ట్రాక్ ఎంతో అవసరం వున్నప్పటికీ, దానికి అనువైన ప్రదేశం స్థానిక డిగ్రీ కళాశాల కావటంవల్ల తగిన రీతిలో స్పందించటం ఎంతైనా అవసరం ఉంది అని అధికారులకు విన్నవించినప్పటికీ స్పందన కరువవ్వటం టెక్కలి ప్రజానీకానికి తీరని లోటు. ఈ అంశంపై వార్తా పత్రికల్లో దఫ దఫాలుగా ప్రచురితమైనప్పటికీ అధికారులనుంచి స్పందన కరువవ్వటం తీరని లోటుకి గురిచేస్తుంది. తక్షణమే ట్రాక్ నిర్మాణము మరియు ఇండోర్ షటిల్ కోర్టు సమస్యలు తీర్చటం ఎంతైనా అవసరం ఉంది అని ఉదయ్ భాస్కర్ తెలిపారు.

# మధ్యాహ్నం భోజనం పథకంలో నాణ్యత లేకపోతే కఠిన చర్యలు

### డిప్యూటీ డీఈవో మోహనరావు



**రామభద్రపురం, జూన్ 19, మేజర్‌న్యూస్:** పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీఈవో మోహన్ రావు హెచ్చరించారు మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్లో బుధవారం పైన అకస్మాత్తుగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన ఆహార పదార్థాలను పరిశీలించారు విద్యార్థులకు పుష్కలంగా వంటలు చేయాలని ఏజెంట్ నిర్వాహకు సూచించారు చిన్నగుడ్లు వచ్చినట్లు అయితే ఫిర్యాదు చేయాలని ఆ గుడ్లను తిరస్కరించాలని తెలిపారు గుడ్డు సుమారు 50 గ్రాములు బరువు ఉండాలని అన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన పథకంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు ఏజెంట్స్ నిర్వాహకులు పై మాట్లాడి వంటలపై వారికి అవగాహన కల్పించాలని అన్నారు అలాగే అక్కడ ఉన్న గోరుముద్దలు బోర్డును పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే కామేశ్వరరావు పై మండిపడ్డారు రాష్ట్రంలో కొత్త ప్రభుత్వంగా మార్చాలని ఆదేశించారు నేను బడికి పోవాలి అనే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి బడి ఈడు పిల్లలంతా పాఠశాలలో ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు ఇందులో భాగంగా వచ్చేనెల 1వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు ఇక్కడ కొత్తగా ఏర్పాటు చేసిన జూనియర్ కళాశాలకు తక్కువ అయింది విద్యార్థులు జాయిన్ కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఒక కళాశాలకు 20 మంది విద్యార్థులు చేరే విధంగా అవ అవగాహన కల్పించాలని అన్నారు దీనిపై మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు సహకారంతో సమావేశాలు ఏర్పాటు చేసి హాజరు పెంచాలని కోరారు ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా యూనిఫారంలో పుస్తకాలు పంపిణీ చేస్తామని అన్నారు డిజిటల్ లెర్నింగ్ ద్వారా పాఠాలు బోధిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఆమె తిరుమల ప్రసాద్ పెంటయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# గిరిజన పిల్లల విద్యాభి వృద్ధికి ఎనలేని సేవ

### కితాబిచ్చిన ఎమ్మెల్యే జయకృష్ణ



సీతంపేట, జూన్ 19, మేజర్‌న్యూస్: గిరిజన పిల్లలు విద్యాభి వృద్ధికి పాటుపడిన సుబ్బారావు సేవలు మరువలేనివని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ కితాభిచ్చారు. బుధవారం పదవీ విరమణ చేసిన హెచ్ ఎం సుబ్బారావు సన్మానకార్యక్రమానికి జయకృష్ణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అనంతరం పదవి విరమణ శుభాకాంక్షలుతో.. గ్రేడ్- ప్రధానోపాధ్యాయులు కొండగొర్రి సుబ్బారావు గారు దోనుబాయి ఆశ్రమ పాఠశాలలో ఉద్యోగ(పదవి) విరమణ చేసిన సందర్భంగా నేడు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ప్రత్యేక అహ్వానితులుగా పాల్గొన్నా యుటీఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి మరియు జనవిజ్ఞానవేదిక రాష్ట్ర కార్యదర్శి శ్రీ గౌంటి గిరిధర్, ద్యామాపీడి కిరణ్ కుమార్ ఏటి డబ్ల్యూ ఓ మంగవాణి, రిటైర్డ్ ఎ టి డబ్ల్యూ ఓ పి జె ఎస్ ఎన్ పట్నాయక్, గత ఎ వి రమణమూర్తి సీతంపేట ఐటిడిఎ డిప్యూటీ డీఈవోపి. నారాయుడుగారు, కొత్తూరు, సీతంపేట మండల విద్యాశాఖాధికారులు సి హెచ్ .గోవిందరావు, అనందరావు గార్లు, ప్రధానోపాధ్యాయులు కె.భాస్కరరావు, సుందరరావులు, యుటీఎఫ్ నాయకులు దండు ప్రకాశరావు,మన్యం జిల్లా యుటీఎఫ్ గౌరవ అధ్యక్షులు ఆరిక భాస్కరరావు, జిల్లా కార్యదర్శి కె.క్రిష్ణా రావు,నాయకులు పి.క్రిష్ణా రావు,పకీరు,రాము,బి.జయప్రకాష్,పి.నారాయణ రావు,సింహాచలం ఐ ఐ టి డి ఎ టీడీపీ కో ఆర్ డి నేటర్ ఐ పవన్ త దితరులు సుబ్బారావు దంపతుల్ని ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమానికి పిడి అర్ సి రెడ్డి వాక్యతగా వ్యాహరించారు. పలువురు హెచ్ ఎం లు, ఓ ఎస్ డి యుగంధర్,పిడి జాకబ్ దయానంద్ తదితరులు పాల్గొన్నారు. సన్మానగ్రహీత సుబ్బారావు మాట్లాడుతూ సహచర ఉపాధ్యాయ లు సహకారం తో మచ్చ లేకుండా హెచ్ ఎం గా పనిచేశానని అయన చెప్పారు. సుబ్బారావు అన్నయ్య కాంతారావు, కుమార్తెలు అల్లుళ్ళు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మలేరియా రహిత సమాజానికి కృషి చేద్దాం

### జిల్లా మలేరియా అధికారిణి మణి



**విజయనగరం బ్యూరో, జూన్ 19, మేజర్‌న్యూస్:** దోమలు పెరుగుదలకు అవకాశాలు వుండే ప్రదేశాలను నిర్మూలించి, మలేరియా రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా మలేరియా అధికారిణి వై. మణి కోరారు. మలేరియా మాసోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక మహిళా ప్రాంగణంలో మహిళా సమాఖ్య సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా నిల్వ నీటిలో పెరిగే దోమ లార్వాలను సభ్యులకు చూపించి అవగాహన కల్పించారు. వారానికోసారి ప్రతి ఇంటా నీటి నిల్వలున్న పాత్రలను ఖాళీ చేసేలా డ్రై డే పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దోమలు పుట్టకుండా చేయడం వలన మలేరియా, డెంగీ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అరికట్టవచ్చని చెప్పారు. ఆడ అనాఫలిస్ దోమకాటు ద్వారా మలేరియా రోగి నుండి ఆరోగ్యవంతులకు సోకుతుందని చెప్పారు. డ్రైడే పాటించడానికి అంగన్వాడీ, సచివాలయ, వైద్య సిబ్బంది తో పాటు సమాఖ్య సభ్యులు చర్యలు చేపట్టాలని కోరారు. డిఆర్ డిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. సావిత్రి సభాధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా మహిళా సమితి అధ్యక్షరాళ్లు వెంకటలక్ష్మి, సత్యవతి, బ్యాంకు లీడర్ రాజకుమార్, ఫైలేరియా యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు

## ఎమ్మెల్యేను కలిసిన డిఎఫ్ఓ



**పార్వతీపురం రూరల్, జూన్ 19, మేజర్‌న్యూస్:** స్థానిక ఎమ్మెల్యే బోనేలా విజయ్ చంద్రను అటవీశాఖ జిల్లా అధికారి పి. ప్రసూన బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారు. తన క్యాంపు కార్యాలయంలో డిఎఫ్ ఓ ఎమ్మెల్యేని కలిసి స్థానికంగా ఉన్న పరిస్థితులను వివరించారు. జిల్లాలో కొంతమేర ఏనుగుల సమస్య ఉందని, సాధ్యమైనంత వరకు శాఖా పరంగా అన్ని చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డిఎఫ్ఓ ఆయన దృష్టికి తీసుకెళ్లారు .ఎమ్మెల్యేను కలిసిన వారిలో రేంజర్ తో పాటు అటవీ శాఖ సిబ్బంది ఫారెస్ట్ ఆఫీసర్లు ఉన్నారు.

### చైతన్య స్కూల్లో చదువుతున్న

## పిల్లలకు తప్పనితిప్పలు



**మక్కువ, జూన్ 19, మేజర్‌న్యూస్:** బొబ్బిలి శ్రీ చైతన్య స్కూల్లో చదువుతున్న పిల్లలకు తిప్పలు తప్పడంలేదు, చుట్టుపక్కల ప్రాంతాలనుండి ఎంతో మంది పిల్లలు చదువులను కొనసాగిస్తున్నారు. ఇందులోభాగంగా మక్కువ నుండీ బొబ్బిలి వెళ్లే పాఠశాల బస్సులో 42 మంది పిల్లలుతో కూర్చోని, ప్రశాంతంగా వెళ్ళవలసిన సిట్లలో మధ్యలో చెక్కలను అమర్చి 67 మంది పిల్లలును కూర్చోండబెట్టి పిల్లలను తీసుకొని వెళ్తుండడంతో పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురైన విషయాన్ని అదే పాఠశాలలో చదువుతున్న పిల్లలు తల్లిదండ్రులు యాజమాన్యంకు ఎన్నోదఫాలుగా వారు గోడు వినిపించినా, పట్టించుకోనందున బుధవారం మక్కువలో కొంతసేపు బస్సును నిలుపుదల చేసి నిరసన చెప్పాట్టారు. ఇప్పటికైనా సంబందిత ఉన్నాతాధికారులు శ్రీ చైతన్య యాజమాన్యంపై తగు చర్యలు చేపట్టి పిల్లలుకు బస్సుల్లో ప్రశాంతమైన వాతావరణం కల్పించి న్యాయం చేయాలని వారంతా కోరడమైనది.

## మస్త్రర్లలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు

### ఏ పీ ఓ త్రినాథ రావు



**రామభద్రపురం, జూన్ 19, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పథకంలో మస్తర్లలో అవకతవకలకు పాల్పడిన సిబ్బంది చర్యలు తీసుకుంటామని ఏపీవో త్రినాధరావు హెచ్చరించారు మండలంలో ఎస్ చింతలవలస గ్రామంలో బుధవారం ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించి మస్తర్లలో తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనికి వచ్చిన వారి పేర్లు మాత్రమే మస్తర్లలో వేయాలని అన్నారు పని గంటలు పెంచడం వలన వేతనం గరిష్టంగా పొందవచ్చని సూచించారు వేతన దారులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఇటీవల కాలంలో ఎండలు ఎక్కువగా ఉండడంతో పని ప్రదేశాల్లో టెంట్లు తాగే నీరు ప్రథమ చికిత్స కిట్లను ఏర్పాటు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు.

## భర్త చావు విని బార్య మరణం కుటుంబ సభ్యులకు గ్రమాస్తులి రూ. 25 వేలు అందజేత



**వంగర, జూన్ 19, మేజర్‌న్యూస్:** వంగర మండలంలోని కొప్పరవలస కు చెందిన బొద్దూరు శ్రీరాములు (64) మరణించారు.గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతు చనిపోయారు.ఈయన మృతి చెందాడు అన్న వార్త విన్న భార్య చినతల్లి కూడా మరణించారు.భార్య బొద్దూరు చినతల్లి కూడా గత సంవత్సరం కాలంగా రక్తహీనత తో బాదపడుతూ భర్త మృతి చెందిన రోజే రాత్రి 12 గంటలు సమయం లో మృతి చెందింది. భర్త చావువిన్నబార్య భర్త మరణ వార్త మరణించింది.వీరికి వివాహితులు అయిన ఇద్దరు కుమారులు ఒకమార్తె ఉన్నారు. బార్య భర్తలు ( శ్రీరాములు చిన తల్లి) ఒకేరోజు మృతి చెందడం తో గ్రామం లో విషాదం నెలకొంది. ఇరువురు ఒకే రోజు మరణించటంతో నిరుపేద లైన వీరి కుటుంబ సభ్యులకు కొప్పర వలస గ్రామ ప్రజలు అందరూ రూపాయి, రూపాయి కూడబెట్టి బుధవారం నాడు సాయం కాలం 25 వేల రూపాయలను అందజేసి సహకరించారు.